REGD. NO. 40 A. విడిప్రతి 12 నయాపైసలు 4-10-57 శుక్రవారం

జమీన్ రైతు

సంపుటి 29 ॥ మేనేజింగ్ ఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ॥ సంచిక 40

ప్రజలపై కాంగ్రెస్ ప్రభావం సన్నగిలుతున్నది!

కాంగ్రెస్ అధ్యక్షుని ఆవేదన : ప్రజలులేని సామ్యవాదంలేదని వివరణ

హైదరాబాదు లేఖ

దక్షిణ ప్రాంతీయమండలి రెండవ సమావేశాన్ని పురస్కరించుకొని, హైదరాబాదుకు గత మూడు, నాలుగురోజుల్లో చాలామంది ప్రముఖులు వచ్చారు. ఈ మండలి సమావేశ నిర్ణయాలన్నీ దినపత్రికలలో వెలువడ్డాయి. కనుక వాటిని ఇక్కడ పునరావృతం చేయ నవసరంలేదు. ఈ నిర్ణయాలన్నీ, దేశీయవ్యవహారాల మంత్రి గోవిందవల్లభపంత్ గారి రాజకీయ విజ్ఞత, పరిపాలనా దక్షతలనే చాటుతున్నాయి. నాలుగు సంవత్సరాల నుంచి నానుతున్న ఆంధ్ర-మద్రాసు సరిహద్దు తగాదాను తాను తలచిన విధంగా పరిష్కరించ గలగడం, ఆయన చాతుర్యాన్ని నిరూపిస్తున్నది. మనం గమనించవలసిందల్లా ఏమిటంటే, ఆంధ్ర, మద్రాసు ముఖ్యమంత్రులు, తగాదాలో ఉన్న సరిహద్దుప్రజల అభిప్రాయాలను అంతగా పాటించకుండానే, అగ్ర నాయకులకు ఎక్కడ కోపంవస్తుందోనని, పటాస్కర్ గారు, సరిహద్దుప్రాంతానికి వెళ్లి స్వయంగా చూడకుండానే ఇచ్చిన నివేదికను అంగీకరించారు. ఇలా మంచి అబ్బాయిల్లా ప్రవర్తించినందుకు, "జటిలమైన సరిహద్దు సమస్యపై, సామరస్యమైన ఒడంబడిక" చేసుకున్నందుకు శ్రీ పంత్ వీరుభయులనూ అభినందించారు.

పంత్ గారి తరువాత నగరానికి ఈవారం విచ్చేసిన ప్రముఖుడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఉచ్ఛరంగరాయ నవల్ శంకర్ ధేబర్. ఆంధ్రదేశంలో కోస్తా జిల్లాల్లో పర్యటించి ఆయన రాజధానికి వచ్చారు. శ్రీ పంత్, శ్రీ ధేబర్ ఉభయులు వేర్వేరు సమావేశాల్లో కాంగ్రెసు కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. దేశీయవ్యవహారాల మంత్రి ప్రసంగం సాధారణంగా పెద్దలు, పిన్నలకు, "నాయనలారా! బుద్ధి కలిగి ప్రవర్తించండి" అని చెప్పినట్లుఉంది. కాని కాంగ్రెసు వ్యవస్థను పటిష్టం చేసేటందుకూ, ప్రజల్లో కాంగ్రెసు పలుకుబడిని ఇనుమడింప చేసేటందుకూ, ఒక అనుభవజ్ఞుడైన కార్యకర్త ఇతర కార్యకర్తలకు చెప్పిన మాటలవలె ధేబర్ భాయి ప్రసంగముంది.

[illegible] లేఖలో పలుమార్లు ఉదహరించిన విషయాన్నే కాంగ్రెసు అధ్యక్షుడు తమ ఉపన్యాసంలో నొక్కి చెప్పారు: సామ్యవాద పద్ధతి సమాజ స్థాపనాశయాన్ని కాంగ్రెసు తమాషా కోసం ఆమోదించలేదనీ, ఈ ఆశయ ప్రాముఖ్యతను, దాని అర్థాన్ని సంపూర్ణంగా కాంగ్రెసువాదులు గుర్తించి, దాని కనుగుణంగా ప్రవర్తించాలనీ, లేకపోతే భారతదేశంలో సామ్యవాదపద్ధతి సమాజంకాక, మనకెవరికీ ఇష్టంలేని మరోపద్ధతి సమాజం వస్తుందనీ ఆయన హెచ్చరించారు. కాంగ్రెసువాదులు తమ ఆశయాన్ని అర్థంచేసుకొనివుంటే, భూకమతాలకు, గరిష్టపరిమితుల నిర్ణయానికి కొందరిలో చేరుకున్న అయిష్టత, సంకోచం వుండవనీ ఆయన అన్నారు. నేడు కాంగ్రెసుకు వున్న పలుకుబడి, ప్రభుత్వాధికారం ద్వారా సంక్రమించిందే కానీ, ప్రజలతోగల సన్నిహిత సంబంధంవల్ల కాదన్నారు. ఎన్నికలు వస్తే ప్రధాని నెహ్రూ దిక్కు చూడడం వినా, కాంగ్రెసు చేయగలిగిందేమీ లేదన్నారు. గత సాధారణ ఎన్నికలలో పెక్కు రాష్ట్రాలలో కాంగ్రెసు ఓటములకు కారణం, ప్రజలపై కాంగ్రెసు సంస్థ ప్రభావం సన్నగిల్లటమే అన్నారు. ఒక పథకాన్ని అనుసరించి అభివృద్ధిని సాధించి, సామ్యవాద సమాజ నిర్మాణానికి యత్నించాలనుకున్నప్పుడు, సంపదను సృష్టించే కార్మిక, కర్షక వర్గాలపై నాయకత్వం కాంగ్రెసు కార్యకర్తల హస్తాల్లో ఉండాలనీ, అప్పుడే నిరాటంకంగా దేశాభివృద్ధి సాధ్యపడుతుందనీ, ఈ రహస్యం కమ్యూనిస్టులకు తెలుసుకాబట్టే, కార్మిక కర్షకులలో తమ పలుకుబడిని స్థిరపరచుకోగలిగేటందుకు వారు ప్రయత్నిస్తున్నారనీ శ్రీ ధేబర్ అన్నారు. కాంగ్రెసు ప్రజలకు దూరమై పోతున్నదనీ, ప్రజలులేని సామ్యవాదమంటూ ఉండదనీ, సామ్యవాద సిద్ధాంతాలను ప్రజలకు ప్రబోధించి, సామ్యవాద నిర్మాణంలో వీరు సచేతనులై పాల్గొనేట్టు చేయాలన్నారు. ఈ పనులను కాంగ్రెసు కార్యకర్తలు, మండల కాంగ్రెసు సంఘాలద్వారా సాధించాలన్నారు. ముఖ్యమంత్రి తమ స్వగ్రామంలో కానీ, హైదరాబాదులోకానీ ఒక మండలి కాంగ్రెసు సంఘంలో చేరి, ఈ సంఘంద్వారా ప్రజల్లోని అన్నివర్గాలతో సంపర్కం పెట్టుకొని దాన్ని, ఒక ఆదర్శ సంఘంగా తయారుచేయడానికి తోడ్పడాలని సూచించారు.

తరువాత ఆంధ్ర కాంగ్రెసువారిలో, సంజీవ రెడ్డిముఠా అని రంగాముఠా అని వున్నాయి కదా, వీటి నెలా తుదముట్టించాలని ఒక కార్యకర్త ప్రశ్నించారు. ఇలా ముఠాతత్వాలతో సంబంధం ఉండి [illegible] చేసేవారికి బాధ్యతగల స్థానాలకు కాంగ్రెసు వాదులు ఎన్నుకోకూడదని కాంగ్రెసు అధ్యక్షుడు సమాధానమిచ్చారు.

దురదృష్టవశాత్తు కాంగ్రెసు అధ్యక్షుని ప్రసంగపూర్తిపాఠం, యథాతథంగా దినపత్రికలలో వెలువడలేదు. ధేబర్ భాయి [illegible] ఆయన చిత్తశుద్ధి. ఆయన గొప్ప వక్త కాదు కాని ఆయన చిత్తశుద్ధి ఆయన వక్తృత్వలోపాలను కప్పేస్తుంది. గాంధీభవనంలో ఆయన చేసిన ప్రసంగం, బూడిదమీద పోసిన పన్నీరేమోననిపిస్తుంది. నిజానికి ఈనాడు కాంగ్రెసులో కార్యకర్తలని చెప్పదగిన వారెంత మంది? అందరూ నాయకులే కాకపోతే కొందరు [illegible] ఉద్యోగులు ఉంటారు. సంస్థ కార్యకర్తగా ఎవరు పనిచేయగలరో? అతను అధికారంలోఉన్న ముఠాకు చెందినవాడు కాకపోతే తమ ఊళ్లో ఒక్క ఒక్క వయోజన రాత్రి పాఠశాలకూడా పెట్టించలేడు.

—మా. వి.



కర్మయోగి, విశ్వకళ్యాణ సంధాయి,
నిత్యసత్యభాషి, నిరుపమాన
త్యాగమూర్తి, పుణ్యధాముండుమాగాంధి
పూలు ప్రతిబెట్టి పూజసేతు.

—శివాశాస్త్రి.

యానాదులకు 20 లక్షలు

ఆంధ్రప్రాంతంలో యానాదుల గృహవసతికి రు. 20 లక్షలు కేటాయించే పథకము రూపొందించబడింది. గత నెల 30 తేది హైదరాబాదులో రాజభవన్‌లో జరిగిన సమావేశంలో యీ పథకం ఆమోదించబడిందని తెలుస్తున్నది. శ్రీ రాఘవయ్యగారి కృషికి [illegible] అభినందనలు.

గుహ భరద్వాజుల సత్కారం

(గతసంచిక తరువాయి)

నిషాదరాజగు గుహుడు గంగానదీ తీరమున నిక్షేపించియున్న గొప్ప సేనను జూచి కలవరమునొంది తన బంధుజనముతో "నదీతీరమున అపారమైన సముద్రమువలె గొప్ప సేన విడిసియున్నది. అది ఎవరిదైయుండును? కైకేయి పుత్రుడైన భరతుడు ససైన్యముగా విచ్చేసినట్లున్నది. అవును. అదిగో రథధ్వజమున ఎగురుచున్న పతాకముపై కాంచన వృక్షము గుర్తు కాన్పించుచున్నది. అది నిశ్చయముగా భరతుని రథమే! అందున్న మహాకాయుడు భరతుడే! అయోధ్యరాజు భరతుడు నేడు రాముని శత్రువుగదా? రాజ్యార్హుడైన రాముడు వనవాసము ముగించుకొనిన పిదప తనకు రాజ్యము దొరకకుండునని తలంచి కైకేయి సుతుడు అడవులందున్న రాముని సంహరించుట కేగుచున్నాడు కాబోలు? రాముడు మనయందరికి ప్రభువు. నాకు పరమాప్తుడు. మీరు మన సైనికులను, మిత్రులను కూడగట్టుకొని యుద్ధసన్నద్ధులై గంగానదీ తీరమున సిద్ధముగా నుండుడు. సైనికులతో మన ఓడలన్నిటిని నింపి యుద్ధమునకు సిద్ధముచేయుడు. భరతుడు రామునియందు ప్రేమ భక్తి కలిగియుండెనేని మనము వారిని సురక్షితముగా ఈ సైన్యములతోడ గంగను దాటించెదము. లేకున్న వారు గంగను దాటకుండ ఎదుర్కొనెదము" అని చెప్పి హెచ్చరించెను.

అట్లు ఆజ్ఞయిచ్చి గుహుడు రాజసంప్రదాయము ప్రకారము కొన్ని కానుకలను గైకొని భరతుని ఎదుర్కొని వచ్చుచుండెను. అట్లేతెంచుచున్న గుహుని సుమంత్రుడు గాంచి వినమ్రుడై భరతునితో "రాజపుత్రా! ఆ కన్పట్టువాడు బోయరాజైన గుహుడు. మీ అన్నకు ప్రాణమిత్రుడు. ఈ ప్రదేశమున కాతడు రాజు. మిమ్ములను ఆహ్వానించుటకు తన పరివారముతో తరలివచ్చుచున్నాడు. వారికి రామలక్ష్మణులు ఎచ్చటనున్నది తెలియును. మనలను వారొకరు సురక్షితముగా గొనిపోగలరు" అని నుడివెను. అంత భరతుడు గుహుని తోడ్కొని రమ్మని అనుజ్ఞనిచ్చెను. గుహుడు భరతుని అనుజ్ఞపొంది సంతోషముతో సపరివారముగా భరతునికడకు వచ్చి, అంజలిఘటించి "ప్రభూ! మీ ఆకస్మికముగ రాకకు మేము కలవరపాటు చెందితిమి. మా స్థావరములన్నియు మీ కొరకే గదా. ఈ రేయి ఇచ్చట విశ్రాంతి తీసికొని రేపు పయనమగుడు. మీరు మీ విశేష సైన్యముతో నొసగు ఆతిథ్యమును, ఉపచారములను స్వీకరించి ఉదయముననే గంగను దాటిపోగలరు" అని వినమ్రుడై చెప్పెను.



భరతుడు బోయ ఱేడు మాటలను విని, "మిత్రమా! నీవు నా అన్నకు చెలికాడవు. ధన్యాత్ముడవైతివి. నీవు ఒక్కడవే నా ఆహారమైన సేనకు నాతిథ్యమీయ తలంచితివి కదా! అదియే గొప్ప విశేషము. మేము భరద్వాజాశ్రమమునకు పోవలెనంటిమి. మాకు ఈ అరణ్యమార్గము తెలియదు. ఈ గంగానదిని దాటుటకు కూడ మాకు నీ సాయము కావలెను" అని ధీమంతుడైన రాజపుత్రుడు పలుకగా గుహుడు చేతులు జోడించి నమస్కరించుచు, "దేవా! నేను, నా సైనికులు మీరక్షణకు జాగ్రత్తతో ఆయుధపాణులై గాచగలము. కాని మీరు ఇంతగొప్ప సైన్యముతో వచ్చుటను జూచి నాకు ఒక సందేహము కలుగుచున్నది. తాము రామ ప్రభువునకు కీడు తలపెట్టి దండెత్తుటకు రాలేదుగదా? నా సందియమును బాపి నన్ను క్షమింపుడు" అని అడిగెను.

గుహుని మాటలు మనంబున బాధకలిగింపగా భరతుడు శరత్కాలపు నింగివలె నిర్మలమైన హృదయముతో, "అయ్యో! రాముని హితులందరును నన్ను అనుమానించి భయపడుచున్నారేల? ఇంతకన్నను నాకు లజ్జాకరము ఏది? ఓ గుహుడా! నీవు శంకింపవలదు. రాముడు నాకు జ్యేష్ఠ భ్రాత కావున నాకు పితృతుల్యుడు. అతనిని అయోధ్యకు మరలి రమ్మని వేడుకొనుటకై కానలకు పోవుచున్నాడను. నన్ను వేరువిధముగా తలంపకుము. నేను ప్రమాణముగా పలుకుచుంటిని," అని సందియమును బాపెను.

గుహుడు భరతుని సద్బుద్ధిని గ్రహించి సంతోషముతో పులకాంకితుడై నిండు మనస్సుతో మరల భరతునిగాంచి, "ప్రభూ! నీవు ధన్యాత్ముడవు. ఈ పృథ్విని నీవంటి త్యాగమూర్తి మరియొకడు లేడు. ప్రయత్నము లేకయే వచ్చిన రాజ్యమును సంపదను నీవు కనుక సులభముగా విడిచి పుచ్చుచున్నావు కాని మరియొకండు అట్లు చేయువాడా? నీ కీర్తి యుగయుగములను శాశ్వతముగానుండును" అని యాశీర్వదించెను. అట్లు వారు సంభాషించుకొనుచుండగా సూర్యుడు అస్తమించెను. గుహుడు భరతునకు, అతని పరివారమునకు సకలసదుపాయములను గావించి భరతునికి ఆతిథ్యమొసంగెను. ఆరేయి వారందరు అచ్చట విశ్రమించిరి. అట్లు శయనించిన భరతుడు మనంబున తన తండ్రి మరణము, అన్న వియోగముగూర్చి చింతించుచు నిద్దురపట్టక శయ్యపై పొర్లాడుచుండెను. అడవిలో మహావృక్షము దావానలముచే బహిఃప్రదేశమును, దానిలో జ్వాలలోపడిన నిప్పుకణము రగులుకొనుటచే లోపలను దహింపబడినట్లు రామునిగూర్చిన చింత అనెడి అగ్నిహోత్రము భరతుని మనంబును కాల్చివైచెను. భరతుడు అధికముగా మనోవ్యథచే బాధపడుచుండుటను గుహుడు కనిపెట్టి కడువ్యథనొంది అతనికడచేరి ఓదార్పు మాటలచే ఊరడించెను.

భరతుడు గుహుని "రాముడిచ్చట విశ్రమించినప్పుడు ఏమి ఆహారమును గొనెను? ఎక్కడ ఆసీనుడయ్యెను? ఏ శయ్యపై నిదురించెను? సీతతో ఏమి చెప్పెను? ఇచ్చట ఏమేమి చేసెను?" అని పరిపరివిధముల ప్రశ్నించెను. భరతుని ప్రశ్నలన్నిటికి గుహుడు పూసగ్రుచ్చినట్లుగా విశదపరచి చెప్పెను. గారచెట్టుక్రింద, సీతారాములు నిదురించిన దర్భశయ్యను చూపించెను. అంతట భరతుడు, "లక్ష్మణుడు ఎచ్చట నిదురించెను?" అని అడిగెను. దానికి గుహుడు లక్ష్మణుని వాక్యములను ప్రస్ఫుటించెను. "దశరథ నృపాలుని పుత్రుడు రాముడు జనక మహారాజు కుమార్తె దశరథుని కోడలు సీతాదేవి కఠినమగు నేలపై పరుండియుండగా నాకెట్లు నిద్దురపట్టును?" అని లక్ష్మణుడు కన్నీరుకార్చుచు చెప్పి ఆరేయి అంతయు నావలెనే కనురెప్ప వాల్పక విల్లంబులను పూని 'కాపలా' కాచెను." భరతుడు మరల "రాముడేమి భుజించెను" అని ప్రశ్నింపగా ఆ బోయరాజు "నేను గొనితెచ్చిన సకల విధములగు ఆహార పదార్థముల నారగింపక లక్ష్మణునిచే పవిత్ర గంగా జలములను తెప్పించి తాను కొంతద్రావి శేషించిన నీరమును లక్ష్మణునకొసంగెను. మరునాడుదయము వారు జటాజూటముల ధరించి కానలకు పోయిరి" అని చెప్పెను. భరతుడు గుహుని మాటలువిని రాముడు సీతతోకూడ శయనించిన దర్భశయ్యను జూచి అపరిమిత దుఃఖముచే దుఃఖార్తులైయున్న తన తల్లులకు జూపించి, రోదించుచు, "ఆహా! దశరథ మహారాజు పుత్రుడు ధర్మాత్ముడైన రాముడు ఈ కఠిన శయ్యపై నిదురించెనే? నావలన గదా రాముడు ఇట్టి యిడుమలకు లోనయ్యెను. ఇదంతయు తెలిసికూడ నేనింకను బ్రతికియుంటినే? నేను కంద మూలాదులను తినుచు నార వస్త్రములను ధరించి శత్రుఘ్నునితోడ రామునికి బదులు వనవాసము చేసెదను. రాముడు ప్రతిజ్ఞ అసత్యము కాకుండును. కాన నేను అన్నగారి నిమిత్తము శత్రుఘ్నునితోడ వనవాసము చేసెదను. రాముడు లక్ష్మణ సమేతుడై అయోధ్యను పాలింపగలడు. దీనికి రాముడు నాతో ఏకీభవించెనా నేను ధన్యాత్ముడ నగుదును. ఏమైనను రాముని పాదములపైబడి ప్రార్థించి పట్టాభిషిక్తుని గావించెదను," అని చెప్పుచు కొంత ఊరడిల్లి ఆరేయి అట్లే గంగాతీరమున గడిపెను.

మరునాడు వలువారకనే భరతుడు మేల్కొని శత్రుఘ్నునిజూచి, "తమ్ముడా! లెమ్ము. లెమ్ము. తెల్లవారినది. ఇంకను నిదురించుచుంటివా? మనమందరము గంగనుదాటి పోవలెను. నీవు వెంటనేపోయి గుహునితో మన ప్రయాణమునకు నావలను సిద్ధపఱుపుమని చెప్పిరమ్ము," అని హెచ్చరించెను. అంత శత్రుఘ్నుడు, "అన్నా నీవలెనే నేనుకూడ రాత్రియంతయు రామునిగూర్చియే తలంచుచు నిదురింపలేదు" అనెను. వారి మాటలలోనే బోయ ఱేడు ఏతెంచి నమస్కరించి, క్షేమంబులరసి సైన్యమును గంగను దాటించుటకు నావలదండు సిద్ధముగా నున్నదని తెలిపెను. వెంటనే చతురంగబలములు, వస్తుసామగ్రులన్నియును నావల కెక్కింపబడెను. నావలు గంగానదిని సునాయాసముగా దాటిపోవుచుండగా సైనికులు, ప్రజలు రాముని కలిసికొనెదమనెడి సంతోషధ్వనులు గొప్పచేయుచు కోలాహలముగా నుండెను. ఆ విధముగా సైన్యమంతయు గంగానదిని దాటిపోగా భరతుడు ప్రత్యేకముగ నావలో బయలుదేరి గంగనుదాటి సైన్యసమేతుడై ప్రయాగ వనమును చేరి అచ్చట కొంతదూరములో కడునమ్రముగా

—రెండవ 7 వ పేజీలో

మెంటా వెంకటచలంశెట్టి అండ్ సన్
స్టోన్‌హవుస్‌పేట ••• నెల్లూరు
ఏజంట్లు
ది వెస్టరన్ ఇండియా ఆయిల్ డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీ - లిమిటెడ్
మా వద్ద
'దీపక్' మార్కుగల కిరసనాయిలు - డీసెలుఆయిలు
మోటారు లూబ్రికేటింగ్ ఆయిల్సు దొరకును

నెల్లూరు బృందావనములో
హోటల్ బృందావనము
అనుభవము – కార్యదక్షతలకు పేర్గాంచిన
శ్రీ రమణవిలాస్‌వారు నూతన
భోజనవసతిగృహము
—— త్వరలో ప్రారంభింతురు ——
అభివాంఛనీయమైన అవసరమైన సమస్త వసతులతో మొదటి తరగతి భోజనములతో పోషకులను ప్రీతిపరచగలరు.
ప్రోత్సహింప ప్రార్థన.

రాజకీయాధిపత్యంకోసం కులాలమధ్య పోరాటం!

రామనాథపురంలో అరాజకం: మద్రాసు ప్రభుత్వానికి సవాలు!

ఇటీవల మద్రాసు రాష్ట్రంలోని రామనాథపురం జిల్లాలో మరావర్లు, హరిజనుల మధ్య కులవిద్వేషం ప్రబలి, మొత్తం దక్షిణ మద్రాసు రాష్ట్రమంతా కల్లోల పరిస్థితులు ఏర్పడ్డవి. హత్యలు, లూటీలు, గృహదహనాలు, అందుమీదట పోలీసు కాల్పులు, తత్ఫలితంగా 40 మంది మరణం! మద్రాసు రాష్ట్రంలో ఎన్నడు కనివిని ఎరుగని అశాంతి!! ఇంతేల దక్షిణ భారతంలో యిలాంటి కులవిద్వేష సంఘర్షణ యింతకు ముందెన్నడూ జరిగియుండలేదంటే అతిశయోక్తికాదేమో!!! హరిజనులు వెళ్ళి మరావరులను పద్ధువునివ్వమని అడగడంతో ప్రారంభమైన యీ చిన్నతగాదా, "చినికి, చినికి, గాలివానయై" మద్రాసు రాష్ట్రాన్ని వూపివేసేంతగా పరిణమించడానికి కారణమేమిటని ప్రశ్నిస్తే సమాధానం దేవునికే తెలియాలని చెప్పవలసి వస్తుంది. కాని యీ కుల విద్వేష సంఘర్షణ వెనక, రాజకీయ, సాంఘిక, ఆర్థిక చరిత్రకూడ లేకపోలేదు. ఈ సంఘటన పూర్వాపరాలను తెలిసి కొనేందుకు వాటిని సంక్షిప్తంగానైనా ప్రస్తావించడం అవసరం.

మొత్తంమీద రామనాథపురం అల్లరులు-ఆధిపత్యంకోసం, మరావరులు నాడారు తెగల మధ్య కుల-రాజకీయ పోరాటమేనని చెప్పాలి. ఈ పోరాటంలో హరిజనులను నాడారులు సాధనంగా వుపయోగించు కున్నట్లున్నది. రామనాథపురం జిల్లాలో మరావరులు, హరిజనులు, నాడారులు ప్రధానమైన కులాలు. ఇక్కడేకాదు తిరునల్వేలి, మధుర జిల్లాలలో కూడ వీరే ముఖ్య కులాలు. కాబట్టే రామనాథపురం అల్లరుల ప్రభావం మధురపై ప్రసరించి, అక్కడకూడ అశాంతి వాతావరణం ఏర్పడింది. ఇందులో మరావరులు వెనకటి సైనిక జాతియే కాదు, అగ్రకులాలు కూడా. పూర్వం వీరి వంశజులే రామనాథపురం జిల్లాను ఏలారట. నాడారులు పై మూడు జిల్లాలలో నోరు గలిగినవారై, మొత్తం వ్యాపార రంగాన్ని ఆక్రమించి యున్నారనే చెప్పాలి. హరిజనులు మాత్రం చాల దుర్దశలో వున్నారు. మరావరుల ముందు హరిజనులు అంగవస్త్రాలు ధరించడం ఒక నేరంగా భావించబడుతుండినది. కాని నాడారులతో పోల్చినప్పుడు, మరావరులు ఆర్థికంగా వెనుకబడి యున్నారు.

కాని స్వరాజ్యసిద్ధి అనంతరం పరిస్థితులలో మార్పు వచ్చింది. దానితో హరిజనుల జీవనగతుల్లోకూడ మార్పురావడం; దాని ప్రభావంతో వివిధకులాల సాంఘిక ఆర్థిక పరిస్థితులలో మార్పురావడం జరిగింది. మరావర్ కులానికి, శ్రీ యు. ముత్తురామలింగ తేవార్ ఎదురులేని నాయకుడు; ఆయన్ను "తేవార్ మహాత్ముడు" అంటారు. ఆయన కాంగ్రెస్‌వాదిగావుండి, తర్వాత సుభాస్ చంద్రబోస్ అనుచరుడై ఫార్వర్డుబ్లాకులో చేరారు. శ్రీ తేవార్‌గారికి ఏ అవమానం జరిగినా, ఆ అవమానం తమదిగానే మరావరులు భావిస్తారు. వీరు యిటీవల ఎన్నికలప్పటి నుండి కాంగ్రెసు సంస్కరణలసంఘం (సి. ఆర్. సి.) తో సాన్నిహిత్యం ఏర్పరుచుకొన్నారు. కాని హరిజనులకు పెద్దనాయకుడెవ్వరూ లేరు. కాని నాడారు కులానికి శ్రీ కామరాజ్ నాయకుడు. ఇంతలో గత ఎలక్షన్లలో కామరాజ్ రామనాథపురం జిల్లాలో నిలిపిన 14 మంది కాంగ్రెసు సభ్యుల్లో 7మంది ఓడిపోయారు. ఈ ఓటమికి నదుముగట్టింది శ్రీ ముత్తురామలింగ తేవార్. అప్పటినుండి తేవార్ పలుకుబడిని దెబ్బకొట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి. మరావరులను "కాలుపాల" వధ చేస్తామనీ, మరావరులకు బుద్ధిచెప్పుమని హరిజనులను రెచ్చగొట్టుతూ కొందరు కాంగ్రెసుమంత్రులు వుపన్యాసాలిచ్చారటకూడ. ఈ ప్రయత్నంలోనే "నాడార్ మహాజనసభ" నుండి విశేషంగా ద్రవ్యం హరిజనులకు చేర్చబడిందని కూడ వదంతి. అంటే, రామనాథపురంలో రాజకీయాధిపత్యంకోసం జరుగుతున్న పోరాట ఫలితమే యీ అల్లరులని కొంత విస్పష్టమౌతున్నది. సత్తూరు (అంటే కామ

—కొరవ 8 వ పేజీలో

ఈ వారంలో-

మన దేశం

మద్రాసులో కాంగ్రెసు పార్టీ బాగా దెబ్బతిన్నదనే భావం వ్యాప్తి వ్యాపిస్తున్నది. పాలకవర్గపార్టీ చాలవరకు పోగొట్టుకొని, ప్రతిపక్షాలవారు. ముఖ్యంగా కాంగ్రెస్ పి. రామమూర్తి, శ్రీ వి. శివజ్ఞానగార్లు ఈ పరిస్థితిని కంట్రోలు చేస్తుండడం గమనార్హమైన విషయం. కాని ప్రస్తుతం కర్తవ్యమేమిటి? అనే చిక్కుసమస్య. న్యాయవిచారణ సాగించాలనే అభిప్రాయం మద్రాసులో సర్వత్రా వుంది. కాని శ్రీ కామరాజ్ ప్రభుత్వం అందుకు దానికి వీల్లేదంటున్నది. ప్రజాభిప్రాయాన్ని శ్రీ కామరాజ్ మన్నించడమే శ్రేయస్కరం. ఈ సమస్యా పరిష్కారంలో రాజకీయాలను చొప్పించకూడదు. రామనాథపురంజిల్లాలో శాంతిని పరిరక్షించడం అత్యంతావశ్యకం. అందుకు శ్రీ తేవార్ విడు

—కొరవ 8 వ పేజీలో

రాజ్ ప్రాంతం) నుండి ఆయుధాలు తయారుచేయబడి, యీ అల్లరులలో విశేషంగా వుపయోగింపబడినవనే అభియోగం కూడ లేకపోలేదు. అందులో పోలీసు అత్యాచారాలు అధికమనికూడ మరొక నిందారోపణ. దానికితోడు శ్రీ ముత్తు రామలింగ తేవార్‌ను మద్రాసు ప్రభుత్వం డిటెయిన్ చేయడం అవివేకమనక తప్పదు. పోలీసు ముందుజాగ్రత్త వహించియుంటే యీ అల్లరులు జరిగియుండేవి కావేమోనని అభిప్రాయం వుంది. కాని జరిగిపోయిందేదో జరిగిపోయింది.

స్టాలిన్ నిజస్వరూపం-9

'అసమాన్యమైన అవతార పురుషుడు' గా అభివర్ణించుకున్న అయోగ్యుడు స్టాలిన్!

స్టాలిన్ పరిపాలన యెంత దారుణమైనదో, స్వోత్కర్ష, ఆత్మస్తుతిపట్ల అతడి మోజు అంతకన్నా అనూహ్యమైనది. రష్యా జాతీయ జీవితంపై తిరుగులేని అధికారమును చేజిక్కించుకొన్న స్టాలిన్, తానొక దైవాంశ సంభూతుడని రష్యన్ ప్రజలచేత, విదేశాల్లోని కమ్యూనిస్టులచేత విశ్వసింప చేయుటకు తగిన ప్రయత్నాలన్నీ చేసాడు. కృశ్చేవ్ పేర్కొన్నట్లు యీ ధోరణి కేవలం మార్క్సిస్టు-లెనిన్ ప్రబోధములకు విరుద్ధమే గాక, మానవ జాతి చరిత్రలోకూడా చాలా అసహ్యమైన విష

శ్రీ గండికోట

వెంకటేశ్వర్లు

యం. ఆత్మస్తుతితో పరవశం చెందిన రాజ్యపాలకులు లేకపోలేదు; కాని తన్నుగూర్చి తానే పొగడ్తలు వ్రాసి, అచ్చువేయించుకొన్న సందర్భం, పలువురు మేధావులు శ్రమకోర్చి వ్రాసిన గ్రంథములు తనపేరిట ప్రచురించినట్లు పేర్కొనడం మొదలగు ఘనత గౌరవములు స్టాలిన్‌కే చెల్లింది.

అంతేగాక తనలో యేలోకానా లేని లక్షణాలనుగూర్చి తనపై తానే ప్రశంసాపరంపరలు క్రుమ్మరించుకోవడం కూడా స్టాలిన్ సందర్భంలోనే విశిష్టంగా కనిపిస్తుంది. విమర్శ, వ్యాఖ్యానములకు అవకాశం లేని స్టాలిన్ పరిపాలనలో, యిట్టి అపభ్రంశ పాండిత్యం తప్పులు తిప్పులుగా సృష్టించడమంటే వల్ల అందరు [illegible] విషయాలను [illegible] గ్రహించలేరు. స్టాలిన్ [illegible] గ్రంథము [illegible], అవతార పురుషత్వ భావం వ్యాప్తిలోకి వచ్చింది. [illegible] మత్తుముందు [illegible], స్టాలిన్ [illegible]

—కొరవ 8 వ పేజీలో



మా ఏజంట్లు

నెల్లూరుజిల్లా హోల్‌సేల్ కో-ఆపరేటివ్ స్టోర్సు

వారి అనుబంధ సంస్థలు

పసిరికలు -
- కామెర్లు
భయపడపనిలేదు
★
డాక్టరు సి రామయ్యంగారు,
రంగనాయకులపేట — నెల్లూరు.

శుభ సందేశం
యాపకోద్రేకము గోరువారికి సర్వవిధా పనగల చికిత్సగలదు. అతి సుకుమారులం నూడ వాడందగు ఉత్తమ పరి. ప్రియ త్నించుడు — ప్యాగతేము.
డాక్టరు: టి. రామచంద్రరావు
H M. P. (Regd)
254, తోంబరంవారివీధి,
పత్తేఖాపేట :: నెల్లూరు

పక్షవాతానికి
PARALYSIS CURE (Regd.)
(Trade Mark No. 154754)
మా నుండు ఆమోఘంగా పనిచేస్తుంది. ఆ వ్యాధి నుండి మిమ్ములు విముక్తి చేస్తుంది. దిగులుపడవలదు. వారంనుండు 8—12—0
డాక్టరు బొమ్మా జితేంద్ర
నెల్లూరు

గూడూరు డి॥ ము॥ కోర్టులో

S. C. S. 228 of 54. E. P. 191 of 56

వ్యాజ్యా రామయ్య ... —వాది.

(1) కొత్తె వెంచలయ్యనుగారా—ప్రతివాదులు.

యీ నెంబరుగల ప్రతివాదులు తా॥ క్రింద వివరించిన ఏ-షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని వైరోర్టువారు 14—10—57 తేదిన వగలు 11 ఎం॥ నుండి బహిరంగముగా వేలం చేయబడును.

షెడ్యూలు:- నెల్లూరు ఠి. డి. యిలాకా రావూరు స. ఠి. లో చేరిన కనుపూరుపల్లి మజరా వెల్రిభొట్లపల్లి గ్రామంలో ప్రతివాదులకు హక్కు ఆనుభవములగల:.

(1) పట్టా నె 145 రు, సర్వే నె 896 రు, దాపు మెట్ట, విస్తీర్ణం య 12—36 ట్లలో ఆనుభవం య 1—50 ట్లు, శిస్తు రు. 15—7—0 ల్లో రూ. 1—4—6 లం. [తూ] షేకు వుశేమహమ్మదు [ద] కదిరి నర్సయ్య [ప] షేకు కాశేమ [ఉ] షేకు వుశేను. యీలోని య 1—50 శెంట్లు. పర్కారుపాట రూ. 250/- లం.

(2) పట్టా నె 145 రు, సర్వే నె 897 రు, దాపు మెట్ట, విస్తీర్ణం య 6—23 ట్లలో ఆనుభవం య 1—50 ట్లు, శిస్తు రు. 7—13—0 ల్లో రు. 1—5—0 లం. [తూ] కదిరి నర్సయ్య [ద] గుర్రిం సుబ్బరాయుడు [ప] ఆసెం వెంచలయ్య [వు] ఆసెం వెంచలయ్య - అంబారపు వెంటసుబ్బయ్య. యీలోని య 1—50 ట్లు. పర్కారుపాట రూ. 175/- లం.

—W. వాసుదేవయ్య - వాది ప్లీడరు.

నెల్లూరు జిల్లా కోర్టులో

O. P. 14 of 52. I. A. 448 of 57.

పై నెంబరుగల పైవర్లగం (1) యాగంటి వెంకటేశ్వర్లు (2) భుజంగరావు (3) దుగ్గమ్మ గార లకు తమ గార్డియన్‌గా ఏర్పాటుచేయమని కోరుతూ పిటిషన్ పెట్టియున్నారు. ఆక్షేపణలుంటేవారు 21—10—1957 తేది పగలు 10 గంటలకు పై కోర్టుకు హాజరై తెలుపుకోవలయును.

—మొన్న సుబ్బరావు - పిటీ అడ్వకేట్.

జమీన్‌రైతు
హేవళంబి, ఆశ్వయుజ శుద్ధ ఏకాదశి
12 ఆశ్వయుజం 1879 (4—10—1957)

ఆంధ్ర దక్షిణ సరిహద్దు సమస్యాపరిష్కారం

పటాస్కర్ నివేదికలోని అన్ని ప్రతిపాదనలను, ఆంధ్రప్రదేశ్, మద్రాసు ప్రభుత్వాలు ఆమోదించటంతో, నాలుగేండ్లుగా రగులుతూవున్న ఆంధ్ర దక్షిణ సరిహద్దు సమస్య కడకెట్టలనే పరిష్కారమైంది.

పటాస్కరు తీర్పునసరించి, తుదరాసు రాష్ట్రంనుంచి ఆంధ్రప్రదేశ్‌కు 314 చదరపుమైళ్ళవిస్తీర్ణం, 95 వేల జనాభాకలుస్తుంది. ఈ 95 వేల మందిలో 60 వేలు తెలుగువారు 31 వేలు తమిళులు మిగతా యితరులు వున్నారు. ఘుమారు 321 చదరపుమైళ్ళవిస్తీర్ణం, 2 లక్షల 40 వేల జనాభా ఆంధ్రప్రదేశ్ నుండి తుదరాసు రాష్ట్రానికి మారుతుంది. ఇందులో 77 వేలమంది తెలుగువారు, 1 లక్ష 57 వేలమంది తమిళులు వున్నారు.

పటాస్కర్ తీర్పులో ఆంధ్రులకే ఎక్కువ నష్టపడ్డారని చెప్పకతప్పదు. న్యాయంగా ఆంధ్రులకు రావలసిన హోసూరు ప్రాంతం మనకు దక్కకుండా పోయింది. హోసూరును చేజేతులా వదలుకోవలసి వచ్చింది. ఆంధ్రులకు తమిళులకు గల తేగాదా కారణాలు తొలగిపోతాయని, ఆంధ్ర దక్షిణ సరిహద్దు సమస్య శాశ్వతంగా పరిష్కారమై పోతుందికదా అనే అశాభావంతో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం హోసూరును పోగొట్టుకోడానికి సమ్మతించి వట్టున్నది.

విశేష ప్రాధాన్యంగల తిరుత్తని దేవాలయం మద్రాసుకు చేరడం తమిళులకు గొప్ప లాభం. కాని ఆంధ్రులకు కలిగిన యీ నష్టం, కోటి రూపాయలతో నిర్మించబడిన ఆర్ణియార్ ప్రాజెక్టు హెడ్ వర్క్స్ ఆంధ్రి పాలింతానికి చేర్చడంతో, కొంత పూడింది. పటాస్కర్ కొందటి నివేదిక, అనుబంధ నివేదిక ప్రకారం, చెంగల్పట్టు జిల్లాలోని పాళ్ళేరి, తిరువళ్ళూరు తాలూకాలలోని ఉత్తర పాళింతము; వేలంజ్చేరి కృష్ణగిరి తాలూకాలలోని భూములు గ్రామాలు ఆంధ్ర ప్రదేశ్‌కు చేరినవి.

కాని పాళ్ళేరి, తిరువళ్ళూరు తెలుగు పాళింతాలు ఏ జిల్లాలో విలీనం కావాలనేసమస్య వెన్నెంటనే వుత్పన్న మౌతున్నది. వాస్తవంలో పాళ్ళేరి, తిరువళ్ళూరు తెలుగువారు, నెల్లూరు మండలీయులతోనే ఎక్కువగా వ్యాపార తదితర సంబంధ బాంధవ్యాలు కలిగియున్నారు. ఆవి పుత్తూరుపేట తాలూకాను ఆనుకొని యున్నవి. చిత్తూరుజిల్లాలో, కృష్ణగిరి తాలూకాలోనుంచి వచ్చిన మూడు గ్రామాలను చేర్చినచ్చు. కేంద్రదేశీయాంగ శాఖవారు, ఆంధ్ర దక్షిణ సరిహద్దు పాళింతాన్ని విలీనంచేసేటప్పుడు వాటిని నెల్లూరు జిల్లాలో చేర్చేవిషయం ఆలోచించవలెను. రాష్ట్రప్రభుత్వంకూడ తదనుగుణంగా నిఘార్సు చేయాలని కోరుకున్నాం.

పటాస్కర్ తీర్పువల్ల ఆంధ్రులకు కొంత నష్టం జరిగినమాట వాస్తవమేకాని, ఆ నష్టాన్ని మనం చేముతాత్రిగా స్వీకరించవలసివుంటుంది. లాభమో, నష్టమో, ఎట్లనో దక్షిణాంధ్ర సరిహద్దు సమస్య ప్రశాంతంగా, సుహృద్భావపూర్వకంగా పరిష్కారమైనందుకు మనం హర్షించవచ్చు. ఆంధ్రుల ఈ సుహృద్భావాన్ని తమిళులు గౌరవించి, ముఖ్యంకు ఆంధ్ర — తమిళ మైత్రి ఎక్కువగా పెంపొందగలదు.

—

భూసంస్కరణాలు

సాధక బాధకాలు

*** శ్రీ తిక్కవరపు రామిరెడ్డి ***

భూ సంస్కరణాలను సంబంధించి తన అభిప్రాయాలను వెల్లడించవలసిందిగా మా విశేషకరి శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారిని అడుగగా, వారు యీ క్రింది విధంగా వ్రాసిరి వ్యాసం.

అన్నీ భూములు ఒకటి గాదు!

భూపరిమితి నిర్ణయించే టప్పుడు, భూ సారము, వాని ఖరీదు మున్నగు విషయాలను పరిశీలించవలసి వుంటుంది.

డెల్టాలో చెరువుల క్రిందవున్న భూములు, నేరుగా కాలం పల ద్వారా పారుదలయ్యే భూములు వున్నాయి.

చెరువుక్రింద వుండే భూములలోగూడా రెండు రకాలుంటాయి. వుదాహరణకు మాగాణిమైన పాట్టిపాళెం తీసుకోండి. చెరువు క్రింద 360 ఖరీదాలు పారువల వుంటుంది. కాని భూముల ధర 10 వేలనుండి కెయ్యి వరకు వున్నది. భూసారాన్ని బట్టి, అది యిచ్చే పంటనుబట్టి యీ ధర ఆధారపడి వున్నది. వెయ్యిరూపాయలుచేసే భూమి చవటిపర్ర. రెండు మూడు దఫాలు నారు వేసినా, పంచం పడేదుం పండడం కష్టం.

చెరువులలోగూడా తేడా!

చెరువులలోగూడా తేడావున్నది. ఇప్పుడు కనిగిరి, పర్చేపల్లి, నెల్లూరు చెరువులు చూడండి. ఇందులో పర్చేపల్లి చెరువుక్రింద విస్తీర్ణం తక్కువ. అందువల్ల నీటి ఎవసాయం బాగుంటుంది. ఈ సౌకర్యం కనిగిరి, నెల్లూరు చెరువులక్రింద వుండకపోవచ్చు. నెల్లూరు చెరువులో గూడా పల్లాపు తూముక్రింద పారుదలవున్నట్లు, యింకొక తూము క్రింద వుండదు.

కాల్వల పారుదల

ఇక నేరుగా కాల్వల పారుదలపల్ల పాగయ్యే భూములకు, చెరువుల క్రిందవున్న భూముల కొంత ప్రాధాన్యం వుండదు. కాల్వకు నీరు వచ్చినప్పుడు వెన్వెంటనే వున్న వారు చేను తోవలసి వుంటుంది. నీరు తగ్గినే, దుక్కి దండిపోతుంది. తిరుగా నీరు వచ్చినప్పుడు దున్ని కేసుకోవాలె. ఈ విధంగా ఒకటికి రెండు మూడు పార్లు దున్నడంవల్ల ఖర్చులు ఎక్కువ కావడమే గాకుండా, భూమి నిస్సారమై, పాసుగాపండే పొలంలో గూడా 10, 15 రూములకంటే ఎక్కువ పండదు.

మునకభూములు

ఇవిగాక నీటిమునక తగిలేభూములు వున్నాయి. వీటిలోగూడా పంటరాదు.

ఇక నాడెల్టా

ఇక నాడెల్టాలో పరిస్థితి కాస్త మరీ అధ్వాన్నంగా వుంది. డెల్టావరె యీ భూములను పరిశీలించడానికి లేదు. వీటి విషయం ప్రత్యేకంగా పరిశీలించాలె. నాడెల్టాలో 250 ఎకరాలుండే రైతుగూడా, ఒక్క పంట త్సరం పండకపోయిందంటే, ఆ సంవత్సర మయ్యే ఆప్పు తీర్చుకోడానికి చాలా రోజు పడుతుంది. అట్లా రెండుమూడు సంవత్సరాలు పండకుంటే అవైతరు పూర్తిగా దివాలా తీయవలసిందే. వరుసగా ఏడెనిమిదేండ్లుగూడా పండని మెట్టప్రాంతాలున్నాయికదా!

ఇన్ని భూముల తరతమ భేదాలకు సంబంధించిన విషయాలు. భూ గరిష్ఠ పరిమితి నిర్ణయించేముందు యీ సాధక బాధకాలన్నిటిని సమగ్రంగా పరిశీలించవలసి వుంటుంది.

మిగిలేభూమి?

ప్రభుత్వం నిర్ణయించే గరిష్ఠపరిమితిపోను, మిగిలేభూమి ఎంత వుంటుంది? దానిని ఏమి చేస్తారు? అనేది ప్రభుత్వానికుండే యిబ్బంది. భూమి అందరు అశిస్తున్నంత ఎక్కువగా మిగలబోదు. అక్కడొక ఎకరా, ఇక్కడొక ఎకరా అచ్చటచ్చటా మిగిలితే దానిని ఎట్లా పంచుతారు? ఎవరికి పంచుతారు? లేక దీనిలో సహకార వ్యవసాయం ప్రజలే పెడతారా? ఈ సమస్యలు పరిశీలించవలసి వున్నది.

ఎవరికని పంచుతారు?

గరిష్ఠ పరిమితిపోను మిగులబోయే భూమి చాల కొద్దిగావుంటుందని నుండే చెప్పాను. భూమి కొనివారుమాత్రం చాల హెచ్చుగా వున్నారు. అందువల్ల ఎవరికని పంచుతారు? దీనివల్ల భూసంస్కరణాలు రావపటికంటే అపకీర్తి ఎక్కువవుతుంది. అన్నదానం చేస్తామని విశేషంగా ప్రకటించి, పదివేల మందివస్తే, మూడువందలకి మూడ్రోజు వంటకేసి వడ్డిస్తే ఎట్లావుంటుందో యిదీ అట్లానేవుంటుంది. అందువల్ల భూమిలేని వారికి పంచడమేకి పాధ్యపడే పనిగాదని దీనివల్ల తేలుతున్నది.

సహకార వ్యవసాయం నష్టదాయకం

ఇక సహకార వ్యవసాయం క్రింద యీ భూమిని వుంచుతారా అంటే, భూమి ఒకే విస్తీర్ణంగా చెల్లాచెదరుగా వుండడంవల్ల సహకార వ్యవసాయానికికే ఆసువుగాదని, దానికి తగినంతపరిమితిగాని వుండదు.

—రెండవ 10 వ పేజీలో

నెల్లూరు నలుచెరగుల్లో

విమర్శకుడు

"కోపాలులేవు; తాపాలులేవు"

గతివారం శ్రీ ఖేబర్ కార్యక్రమానికి సంబంధించి, రాఘవయ్యగారు, ఆక్కడి స్థానిక కాంగ్రెసు నాయకులతో గూడా సంప్రతించి, కార్యక్రమం ఏర్పాటు చేసి వుంటే, యింకా ఎంతో విజయవంతంగా జరిగివుండేదని, ఆ కార్యక్రమాన్ని గూర్చి కాంగ్రెసుకు తెల్పలేదనే విషయం తెలిసి ఖేబర్ కోపపడ్డారని తెలుస్తున్నదని మేము వ్రాసిన దానికి రాఘవయ్యగారు సుదీర్ఘంగా జవాబు పంపారు.

"ఎన్ని ఇతర ఏ ప్రోగ్రాములలోను లేనిది అని హామీయిస్తేనే సేను వస్తాను. ఈ షరతును మీరు పాటించవలెను" అని ఖేబర్ గారు ఖచ్చితంగా చెప్పారని, అందువల్ల ఆనధర్మాన్ని తాను తు. చ. తప్పకుండ నెరవేర్చినానని శ్రీ రాఘవయ్యగారంటున్నారు. మేము అది కాదనలేము. కాని అరుదుగా లభించే కాంగ్రెస్ అధ్యక్షునితోటి అగ్రనాయకుల దర్శనభాగ్యము, వారి సందేశం వినే అదృష్టము జిల్లాలోని కాంగ్రెస్ వాదులందరికీ కల్గించి, కాంగ్రెస్ ప్రతిష్టానికి దోహదమిచ్చివుంటే బాగుండేదనేవరకే మా విమర్శ. మేము యీ సదుద్దేశ్యంతో చేసినవిమర్శను అపార్థం చేసుకోడం దురదృష్టకరం. ఖేబర్ కార్యక్రమమనేది ఒకటున్నదని తెలిసినప్పుడు జిల్లా కాంగ్రెస్ సంఘంవారికైనా వారికి వ్రాసి, కాంగ్రెసుకు సంబంధించినంతవరకైనా కార్యక్రమం ఏర్పాటు చేసుకొని వుండవలసింది. ఇక అయిపోయిన పెండ్లికి మేళం ఎందుకు? ముమ్మాటికైనా, యిలాంటి పొరపాట్లతో సంస్థ శ్రేయాన్ని విస్మరించవద్దని మనవిచేస్తున్నాము. జిల్లాలో కాంగ్రెస్‌ను బలపరచుకోనే అవకాశాన్ని, కాంగ్రెస్ వాదులలో మానసోత్సాహాన్ని కలుగజేసుకోవలసిన తరుణాన్ని జారవిడచారనేది మా విమర్శలోని వుద్దేశ్యం గాని, రాఘవయ్యమీద మాకు "కోపమూలేదు, తాపమూలేదు."

రాఘవయ్యగారి రెండుదశాబ్దాల అవిరామ సేవను ఖేబర్ ప్రశంసించాడని వినడం సంతోషకరం.

8 వేలు గుటకాయస్వాహా!

ఆంధ్రశాసనసభ ప్రతిపక్ష నాయకుడుగా మేరీడ్ పుచ్చలపల్లి సుందరయ్యగారి జన్మస్థానమైన అలగానిపాడు చేనేత సహకారసంఘం తాలూకు ద్రవ్యం షుమారు రూ 8022/- లను, కోఆపరేటివ్ సీనియర్ యిన్స్పెక్టరు, సదరు సంఘ కార్యదర్శి అయిన కె. దశరథరామయ్యగారు గుటకాయస్వాహా చేసినట్లు అనుమానింపబడుతున్నది.

ఈ చేనేత సంఘం నెల్లూరు సేల్సు ఏజంటు ఏలూర్పూరు వెంకయ్యగుప్త నుండి 21-5-56 తేది రూ 1600/-లు తీసుకొని, సొసైటీ డేబుక్కులోగాని, జనరల్ లెడ్జరులోగాని జమవ్రాయలేదని, యీ విషయం గమనించి సొసైటీ డైరక్టర్లు దశరథరామయ్యను ప్రశ్నించగా, అప్పుడు డైరక్టర్ల సమక్షంలోనే, డేబుక్కులో 17-5-56 తేది లెక్కవద్ద కొంత సందువుండగా, అందులో యిరికించి వ్రాయబోగా డైరక్టర్లు పట్టుకున్నారని తెలుస్తున్నది. దశరథరామయ్య యింకేమైనా సొమ్ములు యీవిధంగా దుర్వినియోగం చేసివుంటాడేమోనని అనుమానంగలిగి, సొసైటీ నెల్లూరు సేల్సు ఏజంటు లెక్కలు తనిఖీచేయగా; 31-7-56 తేది రూ 772-12-0, 31-12-56 తేది రూ 1800 లు, 27-3-57 తేది రూ 1350 లు, 1-5-57 తేది రూ 1400 లు, 29-6-57 తేది రూ 1100 లు, మొత్తం రూ 6422/-లు దశరథరామయ్య సదరు సేల్సు ఏజంటువద్ద తీసుకున్నట్లు తేలిందని; యిట్లా తీసుకున్నడబ్బును మేకల శేషయ్య అండ్ సన్స్ అను నూలువ్యాపారస్తునికిచ్చినట్లు దశరథరామయ్య ఆయా తారీఖులలో డేబుక్కు, జనరల్ లెడ్జరులలో యిరికించి వ్రాసినాడని, యీ వ్రాతలలో సిరాభేదమున్నదని, పై నూలు వ్యాపారస్తునివద్దకు డైరక్టర్లుపోయి పైలెక్కల లావాదేవీని ఖాయపరచమని అడుగగా అతను నిరాకరించాడని తెలుస్తున్నది. నెల్లూరు సేల్సుఏజంటువద్ద తీసుకున్నడబ్బుకు సొసైటీ ఆఫిషియల్ రసీదులు గాకుండా, సొసైటీ లెటర్ హెడ్ మీద యివ్వబడినవని; ఈ సంఘకోశం జరిగిన కాలంలో (4-7-56 నుండి 31-8-57 తేదివరకు) డేబుక్కులో సొసైటీ అధ్యక్షుని సంతకం లేదనికూడా తెలుస్తున్నది.

ఈ రూ 8022/-లను సొసైటీ కార్యదర్శి దశరథరామయ్యగారు దుర్వినియోగం చేసినట్లు డైరక్టర్లు అనుమానిస్తున్నారు. ఈ విషయం అధికార్లకు రిపోర్టు చేశారుకూడా. డిస్ట్రిక్టు రిజిష్ట్రారు శ్రీ కోనయ్యనాయుడు గారు, తక్షణం విచారణ జరిపి, దుర్వినియోగం జరిగింది వాస్తవమైతే, కఠినంగా చర్య తీసుకోవాలని కోరుతున్నాము.

మహబూబ్ ఖాన్ యిల్లు, ఆఫీసుసోదా

రాష్ట్రంలోకెల్లా పెద్దబస్‌యజమాని, గొప్ప వ్యాపారస్తుడు, మునిసిపల్ వైస్ ఛేర్మెన్ శ్రీ సొదాగర్ మహబూబ్ ఖాన్ గారి యింటిని, పజీరియా మోటార్ సర్వీస్ ఆఫీసును గత 8 తేది కేంద్ర సి. ఐ. డి. శాఖవారు సోదాచేశారని, నగదు, ఆభరణాలు, లెక్కపుస్తకాల పరిశీలన జరిగిందని తెలుస్తున్నది. ఇన్‌కంటాక్సు గొడవే యీ సోదాకు కారణంగా వుంటుందేమో!

లారీక్రింద స్త్రీ మరణం

కలువాయి వాస్తవ్యురాలు కన్నా వెంకటసుబ్బమ్మ అను 50 ఏండ్ల స్త్రీ, 30 తేది రాత్రి మంచినీళ్ళు ఎత్తుకొని, దండాయనపురం సమీపంలో, పెట్రోలుబంకువద్ద బ్రిడ్జిని దాటుతుండగా, మదనపల్లిలారీ ఒకటి అతివేగంగావస్తూ ఆమెమీద ఎక్కిందని, గ్రేకులు వేసినా ప్రమాదం తప్పలేదని, హాస్పిటల్‌కు తీసుకపోతుండగా, దారిలోనే ఆమె మరణించిందని తెలుస్తున్నది. లారీ డ్రైవరు మాచె సుబ్బారావు అరెస్టుచేయబడినట్లు గూడా తెలుస్తున్నది.

బజారు ధరలు

నెంబరు 1 లుకులు	పుట్టి 1 కి	315.0.0
శేనగలు	,,	250.0.0
నెం॥బియ్యం మేలు	160పా॥కట్ల	44.0.0

నీటిమట్టం

నెల్లూరు ఆనకట్టక్రింద	3. 0	అ.
సంగం ఆనకట్టపైన	0. 6	,,
నెల్లూరు చెరువు	12 8	,,
కనిగిరి రిజర్వాయరు	17. 2	,,

పోలీస్‌జాప్యానికి నిరసనగా గూడూరు కౌన్సిల్ సమావేశం వాయిదా

ఉద్యోగ ధర్మనిర్వహణలో తమ సిబ్బందిపై దౌర్జన్యం జరిగినా ఎలాంటిచర్యా తీసుకోలేదని ఆరోపణ.

మునిసిపల్ వుద్యోగి, తన వుద్యోగ ధర్మాలను నిర్వర్తిస్తుండగా అతనిపై దౌర్జన్యం జరిగితే, రిపోర్టుచేసినా పోలీస్ ఎలాంటి చర్య తీసుకోనందుకు నిరసనగా, గత 30 తేది జరగవలసిన గూడూరు మునిసిపల్ కౌన్సిల్ సమావేశం వాయిదా వేయబడింది.

కె. బాలకృష్ణారెడ్డి అను అతని లైసెన్సు లేని సైకిలును మునిసిపల్ సిబ్బంది స్వాధీనపరచుకొని, ఆఫీసుకు తెచ్చుచుండగా, సదరు బాలకృష్ణారెడ్డి సదరు సైకిలును దారిదోపిడిగా తీసుకొని పోవడమేగాక, అతని పాలుపడ్డకు చెకింగుకుపోయిన మునిసిపల్ వుద్యోగులను, వారి కర్తవ్య నిర్వహణకు అటంకం కల్గించడమేగాక, వారిని అక్రమంగా కొట్టారని, దానిపై పోలీస్ ఎలాంటిచర్య జరపలేదని, మునిసిపల్ సిబ్బంది యావత్తు తమ బాధ్యతలు నిర్వహించలేమంటూ నిరుత్సాహంతో ఆందోళన చెందుతున్నారని, యీ పరిస్థితులలో మునిసిపల్ పరిపాలన చక్కగా నిర్వహించడం కష్టమని భావించి, పోలీస్ అధికారులు తగుచర్య జరుపువరకు కౌన్సిల్ సమావేశములను నిలుపదల చేయుటకు నిర్ణయిస్తూ, ఒక సుదీర్ఘ తీర్మానం గావించబడి, 30 తేది సమావేశం వాయిదా వేయబడింది. నాటిసమావేశానికి హాజరైన 12 మంది కౌన్సిలర్లు ఏకగ్రీవంగా పై తీర్మానం ఆమోదించారు.

పై తీర్మానం నకళ్ళను కమీషనర్ గారు అప్పుడే వున్న సాధికార్లకు తంతిద్వారా తెలియజేశారు.

దీనిఫలితంగా డిప్యూటీ. యస్. పి. శ్రీ రామకోటారెడ్డి, సర్కిల్ శ్రీ రహంతుల్లాగారలు కలుగజేసుకొని స్వయంగా మునిసిపల్ సిబ్బంది రిపోర్టును విచారణకు తీసుకొని, యీ సందర్భంలో కె. బాలకృష్ణారెడ్డిని, మరిముగ్గురిని 1 తేది అరెస్టుచేసి, న్యాయశాఖ రెండవ క్లాసు మేజస్ట్రేటువద్ద హాజరుపెట్టగా, వారు జామీనుపై విడుదలకాబడ్డట్లు తెలుస్తున్నది.

— మా గూడూరు విలేకరి

టెండరు నోటీసు

శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానమునకు, కొండమెట్లకు (నరసింహులకొండ) ఎలక్ట్రిక్ దీపములు వేయుటకు రూ. 8373/- ఎస్టిమేటు వేయబడియున్నది. కంట్రాక్టు కోరువారు రూ. 250/- లు డిపాజిట్టుతోటి సీలుటెండర్లు 10-10-57 తేది పగలు 12 గం॥ లోపల నాదగ్గర దాఖలు చేయవచ్చును. ఇతర వివరములు! నెల్లూరు మూలపేటలో నుండు సదరు దేవస్థానం ఆఫీసునందు తెలుసుకొనవచ్చును. — ఆ. వెంకట్రామరెడ్డి, దేవస్థానం మేనేజింగ్ ట్రస్టీ, 4.10.57.

నెల్లూరు స్టేషన్‌లో రైళ్ల రాకపోకలు

అక్టోబరు 1 తేది నుండి నెల్లూరు స్టేషనులో రైళ్ల రాకపోకల వివరాలను దిగువ యిస్తున్నాము. పెట్టుబాయ్లర్ల జంతా రద్దుచేయబడింది.

	ఉత్తరం పోయేవి			దక్షిణం పోయేవి		
		రాక.	పోక.		రాక.	పోక
1. వాల్తేరు - మద్రాసు పార్సిల్ ప్యాసింజర్	ఉ.	5-33	5-53	రా.	10-34	10-59
2. బెజవాడ-మద్రాస్ ప్యాసింజరు	మ.	1-50	2-00	మ.	3-17	3-27
3. ఢిల్లీ ఎక్స్‌ప్రెస్	మ.	2-03	2-07	ఉ.	10-26	10-29
4. ఢిల్లీ జనత	మ.	3-04	3-12	ఉ.	9-03	9-08
5. రేణిగుంట-బిట్రగుంట ప్యాసింజర్	సా.	6-59	7-04	ఉ.	7-31	7-39
6. హౌరా మెయిల్	రా.	11-03	11-07	ఉ.	4-13	4-17
7. మద్రాసు-విశాఖపట్టణం ప్యాసింజరు	రా.	12-01	12-06	మ.	3-44	3-49

ముదివర్తిపాళెంలో మంత్రి శ్రీ సంజీవయ్య, కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు

నెల్లూరుతాలూకా ముదివర్తిపాళెం గ్రామంలో, ఇందుకూరుపేట జాతీయవిస్తరణ సేవాకేంద్రం యాజమాన్యమున నిర్మింపబడిన సత్యపథమును గ్రామమందిరమునకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారును, విద్యాపథవమును పాఠశాలభవనమునకు పాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యగారును, గోపథమును బృందావన పశువైద్యశాలకు పార్లమెంటుసభ్యులు శ్రీ బేజవాడ లక్ష్మీనరసారెడ్డిగారును ప్రారంభోత్సవములు జరిపారు. శ్రీ మంగల్లు కోదండరామరెడ్డి యం. యల్. ఏ. గారు జాతీయపతాకమును ఆవిష్కరించారు. నాటి సభకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు అధ్యక్షత వహించారు.

శ్రీ చలంచర్ల రాఘవరెడ్డిగారు మంత్రిగారికి, కాంగ్రెసు నాయకులందరికీ సుస్వాగతం పలికారు. స్థానిక పంచాయతీ ప్రెసిడెంట్ కాంగ్రెసు అధ్యక్షులకు, మంత్రిగారికి వినతిపత్రం సమర్పించారు. అందులో పాఠశాల భవనమునకు, పేద విద్యార్థుల వసతిగృహమునకు ప్రభుత్వ సహాయం అర్థించారు. సద్య కృత్యములు సమర్పించబడినవి.

సభాధ్యక్షులు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సత్యనారాయణరాజు, మంత్రి శ్రీ సంజీవయ్య, శ్రీ లక్ష్మీనరసారెడ్డిగారలను సదస్యులకు పరిచయంచేస్తూ, చాలకాలంగా గ్రామాలు నిర్లక్ష్యం చేయబడినవనీ, నేడు గ్రామీణాభ్యుదయానికి సదవకాశం ఏర్పడిందనిచెప్తూ, స్థానికాభివృద్ధి పథకాలక్రింద మూడుచక్కని భవనాలు నిర్మించుకొన్నందుకు ముదివర్తిపాళెం గ్రామస్థులను మిక్కిలి అభినందించారు. ప్రజాభ్యుదయ కార్యసాధనకోసం విరివిగా పన్నులు చెల్లించమని విజ్ఞప్తిచేశారు.

శ్రీ సత్యనారాయణరాజుగారు మాట్లాడుచూ, పేద ప్రజలు శ్రమదానం చేయాలనీ, ధనికులు విరివిగా పన్నులు చెల్లించాలని కోరుతూ, ఏ నాగరిక దేశంలో జూచినా, ధనికులమీద పన్నులు వేయకుండా ఏ యభివృద్ధి జరిగిలేదన్నారు. పేదలు, సన్నకారు రైతుల మీద పన్నులు విధించకూడదనీ, నీటి శిస్తు పన్నును భూసంపదనుబట్టి క్రమానుగతంగా విధించాలన్నారు. దారిద్ర్య నిర్మూలనలో ప్రజల సహకారమును అర్థించారు.

మంత్రి సంజీవయ్యగారు ముదివర్తిపాళెము ఆదర్శప్రాయంగా రూపొందిస్తున్నందుకు గ్రామస్థులను అభినందిస్తూ, పేదవిద్యార్థుల హాస్టలుకు రికగ్నిషన్ యిప్పిస్తానన్నారు. శ్రీ బేజవాడ లక్ష్మీనరసారెడ్డిని ఆదర్శంగా తీసుకొని దానధర్మాలు చేయమని కోరారు.

శ్రీ బేజవాడ లక్ష్మీనరసారెడ్డిగారు ఉపన్యసిస్తూ, ప్రజలతో నిత్యసంబంధం కలగడానికి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు తనకు దారి చూపారని చెప్పారు. ముదివర్తిపాళెం పశువుల డాక్టరు వారిని 24 గంటలు క్యాంపులలో వుండడం సముచితం కాదన్నారు.

ఇందుకూరుపేట బి. డి. ఓ. శ్రీ మాణిక్యసింగరావు, శ్రీ కొండూరు వెంకరెడ్డిగారు వందన సమర్పణం చేశారు. —మా. వి.

భూ సంస్కరణలు

(4 వ పేజీకొనసా)

అయితేగాని ఒక పెద్ద సహకార వ్యవసాయం చేసినా, దాని పెత్తనం వహించే వారికి, సేద్యపుఖర్చులకు వచ్చే ఆదాయం సరిపోయి, మిగిలేదేమీ వుండబోదు.

ఇంతేగాక అసలు సహకార వ్యవసాయమంటే యెవ్వరికీ శ్రద్ధవుండదు. సరిగా చేయబడని సేద్యాన్ని "యిది పుణ్యమైన సేద్యంగా వున్నదే" అనడం అలవాటు. సొంతంవున్నైతే రాత్రింబవళ్ళు నిద్రాహారాలు మాని కనిపెట్టుకొనివుండి రైతు పొలానికి నీరుకట్టుకుంటాడు. ఎండగాని, వానగాని పనిచేస్తాడు. కాని సహకార వ్యవసాయంలో ఎవరికి పట్టింది? అని ఎవరిపాటికివారు పూరుకుంటారు. దాని వల్ల వుత్పత్తి తగ్గిపోతుంది. కావున యీ విధానము ఆచరణ సాధ్యంగాదు; నష్టదాయకమనే చెప్పవలసివుంటుంది.

అమ్మడం ఎవరికిలాభం?

గరిష్ఠ పరిమితిపోను, మిగతా వుండే భూములను, వారియిష్టంవచ్చిన వారికిఅమ్ముకోవాలనే సూత్రం తిరువాన్కూరు కొచ్చిన్ రాష్ట్రంలో ప్రజాసోషలిస్టు ప్రభుత్వం సూచించినట్లు వుపయోగకరంగా వుంటుందా అంటే అదీ లాభదాయకంగా కనబడలేదు. దీనివల్ల భూమిలేని పేదలకు యీ భూమి చెందదు. గరిష్ఠ పరిమితికంటె తక్కువ గలిగిన మధ్యతరగతి రైతే యీ భూమినిగూడా కొంటాడు. దీనివల్ల పేదవారికి నష్టమేగాని లాభంలేదు.

శాశ్వత కౌలుకివ్వడమే వుత్తమ మార్గం

నాకు తోస్తున్న వుత్తమ మార్గం ఒక్కటే. గరిష్ఠపరిమితిపోను మిగిలివున్న భూమిని; ఆ భూమిగలరైతే, భూమిలేకుండా వ్యవసాయంమీద ఆధారపడి బ్రతికే పేదవానికి, ఒక్క ఎకరాకు మించకుండా కౌలుకివ్వడమే వుత్తమమార్గంగా కనబడుతుంది. ఇట్లా కౌలుకిచ్చే భూమికి మక్తా చాల తక్కువగా వుండాల. మొదటిరకం భూమిఐతే (అంటే ఎకరాకు ముప్పందుం, రెండు పుట్లు పండేభూమి) 10 తూములమక్తా వుండవలెను. రెండవ పంటలో గూడా రైతుకు కొంతభాగ ముండవలెను. పది మోపుల గడ్డి గూడా భూయజమానికి యివ్వవలెను. కౌలుదారును తొలగించే హక్కు యజమానికి వుండకూడదు.

కౌలుకిచ్చినభూమిని ఆరైతే అప్పుడప్పుడు తనిఖీచేస్తాడు. భూసారం చెడకుండా చూచుకుంటాడు. దీనివల్ల ప్రభుత్వానికి వ్యయం తప్పడం, వుత్పత్తి దెబ్బతినకుండడం, భూమిలేనిరైతుకు భూమిదొరకడం జరుగుతుంది. ఇదే భూసమస్యకు చక్కని పరిష్కార మార్గమని నా అభిప్రాయం.

భూగరిష్ఠ పరిమితి: కొన్ని చిక్కులు

గరిష్ఠపరిమితి, దానికి సంబంధించిన కొన్ని చిక్కుల విషయంలో నా అభిప్రాయాలు వివరిస్తాను.

రైతు కుటుంబాలు వంశానుగతంగా, తరతరాలుగా కొన్ని ఆచారాలకు, ఒక రకమైన జీవిత విధానానికి అలవాటుపడి వున్నవి. వాటిని యీనాడు వున్నట్టుండి మార్చుకొనమంటే అది న్యాయముగాదు, సాధ్యమైనపనిగాదు. నగరాల్లో పెలమ ఇంగ్లీషువేలు లక్షాధికారులు డాక్టర్లున్నారు. సంవత్సరానికి లక్షలు రెండులక్షలు సంపాదించే కంట్రాక్టర్లున్నారు. పట్టణాలలో ఒకటికి పదిండ్లు పెట్టుకొని పంచల వేలు సంపాదనగలవారున్నారు. వీరందరిని వదలి రైతునుమాత్రం సామాన్యకొలతకు

ఆశ్రమం.

గరిష్ఠ పరిమితి యింతని నిర్ణయిస్తారు. ఆ నిర్ణయం తర్వాత పంటలెక్క ఎక్కువవుతుంది. అప్పుడు వారేమిచేయాలి? నేను ముందు సూచించిన ప్రకారం మిగతా భూమిని ప్రభుత్వం పెద్దకొనకుండా, కౌలుకిచ్చే విధానం వుంటే, యిలాంటి ప్రత్యేక సందర్భాలలో భూమిగలవారికి అన్యాయం జరగకుండా వుంటుంది. అసలు గరిష్ఠ పరిమితి నిర్ణయం కుటుంబ సభ్యులనుబట్టి జరుగవలెను.

గరిష్ఠ పరిమితి నిర్ణయంవల్ల రైతుకు మరొకరకమైన నష్టంగూడావున్నది. 20, 25 ఎకరాల గరిష్ఠ పరిమితిగా నిర్ణయిస్తారనుకుందాం. రైతు కుటుంబ ఖర్చులు, బిడ్డల చదువు సంస్కారాలు, యీ ఆదాయంలోనే జరగవలసి వుంటుంది. ఈ ఆదాయంలో ఒక పెద్దకు బిడ్డలను వున్నత విద్యకు పంపడం రైతుకు సాధ్యపడుతుందా? తక్కిన అన్నివర్గాలకు యెక్కువ అవకాశాలుకల్పించి, రైతు బిడ్డలకు విద్యాబుద్ధులు గరపుటకే అవకాశం లేకుండా చేయడం ఏమి సాంఘిక న్యాయమౌతుంది?

పేదవారికి మార్గం

భూమిలేని పేదవారికి భూవసతి కల్పించాలంటే, క్రొత్తగా వస్తున్న ప్రాజెక్టుల క్రింద వేలు, లక్షల ఎకరాలు లభ్యమౌతున్నవి. అక్కడ బీడుగానే వుండడం లేదు. అందువల్ల భూమి కావాలని కోరే పేదవారిని అచ్చటికిపంపి, భూములిచ్చి, వ్యవసాయానికి అవసరమైన సౌకర్యాలు కల్గించడం బాగుంటుంది. వీరితో పాటు సేద్యం శ్రద్ధగాచేయగల వ్యవసాయానుభవంగల రైతులకు కొందరికి అచ్చట భూవసతి కల్పించి, వారినిగూడా అక్కడకు పంపితే, తక్కినవారు శ్రద్ధగా వ్యవసాయం చేయడానికి అవకాశం కలుగుతుంది.

ఇదివరలో కె. సి. కెనాలుక్రింద వృత్తిరాని రైతులవద్దనేం వ్యవసాయంకేశారు. కాని తర్వాత విషేధించారు. దానివల్ల వారు సేద్యంచేసిన చోటమాత్రం బాగున్నది. తక్కినచోట అటవీని పర్వనియోగ్యకేను కొని, వ్యవసాయం అభివృద్ధి చేయలేరు.

ఈ భూములలో సహకార వ్యవసాయం గూడా ప్రయత్నించవచ్చు. ఇచ్చట మోడల్ విలేజి నిర్మించడంగూడా బాగుంటుంది.


గూడూరు వార్తలు

(5 వ పేజీకొనసా)

26 తేది గవారి బంగళావద్ద దక్షిణభారత మైకాగని యజమానులసంఘ అధ్యక్షుడు సమావేశం కృతజ్ఞతా సభజరిగింది. శ్రీ బి. కృష్ణస్వామిగారు మాట్లాడుతూ ప్రజాభిప్రాయాన్ని మన్నించి ఇన్స్టిట్యూటును గూడూరులో నెలకొల్పినందుకు డైరక్టరు, కృషిచేసిన "లక్ష్మాజీ" శ్రీ జస్. వి. నరసింహారావుగారికిని కృతజ్ఞతాపూర్వక వందనాలు అర్పించారు.

మైనింగ్ ఇన్స్టిట్యూట్ కు యిదివరకే 20 ఎకరముల స్థలము వుచితంగా యివ్వబడినది. దాని తర్వాత కేంద్రంగూడా గూడూరులో నెలకొల్పవద్దంలో మరొక 10, 12 ఎకరాల స్థలాన్ని యిర్పించగలమని, విద్యార్థుల శిక్షణకు తమ గనులలో మైకా యజమానులు సౌకర్యాలు కలుగచేయగలరని శ్రీ నెల్లూరి వెంకటకృష్ణారెడ్డిగారు తెలియజేశారు. మైనింగు ఇన్స్టిట్యూటు హాస్టలుకు వంట సామాగ్రులను శ్రీ వెంకటకృష్ణారెడ్డిగారు, విద్యార్థులకు కావలసిన పరికరాలను శ్రీ సి. ఆర్. రావుగారు యిచ్చుటకు వాగ్దానం చేశారు. శ్రీ మారింరెడ్డి రమణారెడ్డిగారి వందన సమర్పణతో సభముగిసింది.

మా వద్ద
డినేచర్డ్ స్పిరిట్
మరియు
ఫ్రెంచ్ పోలిష్
మరియు
వార్నిష్
విక్రయించబడును
శ్రీ సాయిబాబాస్టోర్స్
16/647-B, మద్రాసు బస్టాండు,
నెల్లూరు



786
పక్షవాత స్పెషలిస్టు
హకీం: Md., ఇబ్రాహీం
(చిరకాల అనుభవ వైద్యము)
వహాబ్ పేట (పత్ బైలురోడ్డు) నెల్లూరు

శ్రీనివాసా టెక్స్ టైల్స్ (ఏజెన్సీ)
స్టోన్హౌస్పేట ::: నెల్లూరు
1. లాయల్ టెక్స్ టైల్ మిల్స్, లిమిటెడ్ - కోవిల్పట్టి.
2. విరుధునగర్ టెక్స్ టైల్ మిల్స్.
3. మీనాక్షీ మిల్స్, లిమిటెడ్ - మధుర.
4. కాశీశ్వర్ మిల్స్ - మధుర.
మిల్లులగుడ్డ నానా రకములు మేము సప్లయి చేయుదుము.
మేనేజింగ్ పార్టనర్: ఆర్. వి. సుబ్బారావు.

జనవాణి

ఈ శీర్షికక్రింద వివిధ సమస్యలనుగూర్చి పాఠకులు చర్చించవచ్చు. తమ తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెలిబుచ్చవచ్చు. వ్యక్తిగత దూషణలకుమాత్రం యిది వేదికకాదు　—సం. జ. రై.

సోమశిల:

శ్రీ రాఘవయ్య

మరిలా మీ 13-9-57 తేదీ పత్రికలో వెన్నెలకంటి రాఘవయ్యగారు "సోమశిల — దానికి కలిగిన కడగండ్లు"ను గురించివ్రాసిరి. దానిలో వారు చేయిన పొరబాటులకు, సత్యదూరములకు, అసంబద్ధ ప్రవచనములకు జవాబు యిచ్చుటకు నేను అర్హుడనుకాను. ఖోస్లా కమిటీవారి రిపోర్టులో రాఘవయ్యగారి రాయబారమునుగురించి వ్రాసిన యీ దిగువ వాక్యములతో రాఘవయ్యగారికి పరిచయము కలిగించవలసిన అవసరమేర్పడినందుకు చింతించుచున్నాను.

"Shri V. Raghavayya M. L. A. preferred Nandikonda project to Krishna pennar project as it would provide irrigation to a large area of Nellore District than the latter. He mentioned that the final selection of the project should be made with due regard to cheapness, feasibility of irrigation, development in the area, the needs of the famine stricken areas and the water supply requirements to the Madras City. He recommends a lower dam at Siddeshwaram to meet the requirements of the Royalaseema Districts."

(శ్రీవి. రాఘవయ్య యం.ఎల్.ఎ. నెల్లూరు జిల్లాలో యెక్కువభాగమునకు పారుదల వసతులనుకలిగించేది నందికొండ ప్రాజెక్టు, కృష్ణపెన్నారు ప్రాజెక్టుకంటే మేలనెను. ప్రాజెక్టు కడపటి నిర్ణయము తక్కువ వ్యయము, ఆ ప్రదేశములోని పారుదల వసతుల అనుకూలత, కాటక ప్రదేశముల అవసరములు, మదరాసు పట్టణమునకు నీటిసప్లై వీనిని గమనించి చేయవలసియుండునెను. రాయలసీమజిల్లాల పారుదల అవసరములకుగా సిద్ధేశ్వరంవద్ద దిగువడామును ఆయన సిఫారసుచేసెను.)

కాంగ్రెసు ప్రభుత్వము, కాంగ్రెసు ప్రతినిధులు పూరుకున్నప్పటికినీ, అవకాశమున్నప్పుడెల్ల సోమశిలను గురించి ప్రస్తావించి, వాదించి, కేంద్ర ప్రభుత్వముయొక్క దృష్టి నాకర్షింప జేసినవారు రామచంద్రారెడ్డిగారే నని పత్రికలు చాటుతూవుండిన రాఘవయ్యగారు మరచిపోయివుంటే దానికి రెవరు బాధ్యులు. రెడ్డిగారియొద్ద సోమశిలనుగూర్చి వుండేడి ఫయిలును ఆమూలాగ్రముగ చదువవలసినట్లు నాకవకాశమిచ్చిన రాఘవయ్యగారికి నేను కృతజ్ఞుడను.

సోమశిలను గురించి వారెంత కృషిచేసినది, ఆ కృషిలో యేకొంచము మాత్రము ప్రచురింపబడినది, ఆ ఫయిలు చూచినవారికి తెలియగలదు. రాఘవయ్యగారి నిజమునకు దూరమయినవ్రాతలను నేను విమర్శించ దలచుకోనలేదు.

బుచ్చి — వెన్నెలకంటి అంజనేయులు
17—9—57.

శివారెడ్డి పద్యాలు

కోవూరు తహశీల్దారు పెనాల్టి

కమ్యూనిస్టుగూండ కరపత్రములుజూచి
తత్రపాటుపడకు తాహ్సిదారు!
వ్యాధినిజికిపోర్తి చాదండి యింకాస్త
కుప్పికట్టు, చాల్దు గుండెకాయ.

మునిపర్తి కమ్యూనిస్టులకు
వత్తిల్లిని తిక్క మంచివాడైనైతే
మొదటిది 'శేగవపాడే'
యని కంట్లోబట్ట! దాని చైటముకేరా?

కడుపుకేమి తిండి కాంగ్రెసుపెట్టాల!
కమ్యూనిస్టుపార్టి కార్యకడిగి
కత్తి సుత్తిబట్టి కాలమ్మ గడపాల!
దంచవయు పెనాల్టి దరస్త కేమి!

లేగుంటపాడు అపోతమ్మ

అపోతమ్మ నిన్ను యవమానపరిచారు,
కమ్యూనిస్టు కొంటెకాయమూక,
కోడిపిల్లనీల, సుర్లోకిరాజేల,
వారి బాలముకాస్త వదలగొట్టు.

ఉమ్మడి కమతాలు

ఉమ్మడి కమతాల్దేనికి!
నెమ్మదిలేదాయెమనకు నెప్రొహూ పరధ్యానమ్మున శేరైనా కా
నిమ్మనియంటాడు, ఎంత నిష్ఠురటయ్యా!

మాయకారిరష్య మాటల్లోపడిపోయి,
పొంగిపోయి, వారి పొగడతలకు
లొంగిచెప్పినాడు కొట్లాటపాశ్చాత్య
రాజ్యములతో, ముప్పురాకపోదు!

ఉమ్మడి కమతా లేకా
లమ్మునమ్మన్నదెయు, శేమలాభము ఫలపా
యమ్మదుగంటును, యువవ
వ్యమ్మగు నీస్కీము పెట్టవద్దమహాత్మా!

మనిషికొక్కయెకర మాగాణిరాబోదు
పంచుకొంటె, యాలోచించుకుంటె,
కవల మెందుకండి! కష్టించిపనిజేప
మానిలేదు, వద్దులామాదీన.

మాలవచ్చెరేందో, మంచైనుకెండేళ్లు,
ఉన్నమటును గుట్టుగూరుకోండి.
చిచ్చుపెట్టకండి చెడిపోద్దిదేశమ్ము
గోలచేసితే రైతుమూలబడితే.

నయగుణమందు, రైతు, వ్యవసాయశాస్త్రంలో
పండితుండు, పైన పాతచెయ్యి,
అతికుశాగ్రబుద్ధి ఆచార్య రంగన్న
మాటవినుడు, దీన్ని మానుకొనుడు.

గూడూరు వార్తలు

* * * మా విలేకరి * * *

జయరాం కళాసమితి ప్రారంభోత్సవం

గూడూరు పరస్వతీ టాకీసులో యిటీవల "జయరాం కళాసమితి" ప్రారంభోత్సవం జరిగింది. శ్రీ సి. వి. కృష్ణయ్యగారు నాటిసభకధ్యక్షత వహించారు. వారు శ్రీ జయరాంగారి జీవిత విశేషాలను వివరించారు. శ్రీ సిద్దారెడ్డి వెంకట్రామరెడ్డిగారు, సభాసదులకు స్వాగతమిచ్చారు. వి. ఆర్. కాలేజి చరిత్ర ప్రధానోపన్యాసకులు శ్రీ ఆర్. సుబ్బారెడ్డిగారు, సంఘజీవనంలో కళల విశిష్టతను వుద్ఘాటించారు. "కళ"నే జీవితపరమావధిగా నెంచి అమరత్వంపొందిన శ్రీ జయరాంగారిపేర, యీ సంస్థ స్థాపన గావించబడినందుకు అభినందించారు. ఇంకా పలువురు శ్రీ జయరాం జీవితమును గురించి వుపన్యసించారు. కుమారి చంద్రలేఖ భరతనాట్యం ప్రదర్శించింది. శ్రీ సి. వి. కృష్ణయ్యగారు ఆమెకు వెండికప్పును బహూకరించారు. అయితా బలరామయ్య వందనసమర్పణం చేశారు.

సమితి అధ్యక్షులుగా శ్రీ సిద్దారెడ్డి వెంకట్రామిరెడ్డిగారు ఎన్నుకోబడ్డారు.

పిన్‌బోర్డ్ ఆట కేసుతీర్పు

పిన్‌బోర్డు, బాల్‌బాక్సు ఆటలను నిర్వహించారని శ్రీ యస్. కె. భాషా, తిరువేంగళ మొదలియార్ మరియిద్దరిపై గూడూరు పోలీసు పెట్టిన కేసును, గూడూరు సెకండ్‌క్లాస్ మేజస్ట్రేట్ విచారించి, ముద్దాయిలు నిర్దోషులని నిర్ణయిస్తూ తీర్పు యిచ్చారు. "పిన్‌బోర్డు" ఆట జూదమా కాదా అనే మీమాంస జరిగింది. ఇది నైపుణ్యంతోకూడిన పని అనీ, దీనిలో మోసం ఏమీలేదనీ, "సైడ్ బెట్టింగ్" వున్నప్పుడే జూదంకాగలదనీ మేజస్ట్రేట్ అభిప్రాయపడ్డారు.

పోస్టల్ బట్వాడా

గూడూరులో జనాభా పెరుగుదలకు అనుగుణ్యంగా, ఇటీవల కొన్ని పోస్టాఫీసులు అదనంగా తెరువబడినా, పోస్టల్ బట్వాడామాత్రం సంతృప్తికరంగాలేదు. ఊరంతా నాల్గుబీటులుగా విభజించబడి, 8 మంది పోస్టుమెన్‌లే పనిజేస్తున్నారు. ముఖ్యంగా పడమట గూడూరు, నరసింగరావుపేట ప్రాంతాల్లో లాబులబట్వాడా ఆలస్యంగా జరుగుతున్నది. నరసింగరావుపేట సబ్ ఆఫీసులో ఒక్క పోస్టుమాస్టరే నాలకస్తంమీద పనిజేస్తున్నారు. వారికి తోడుగా పనిజేయుటకు మరొక గుమస్తాను నియమించడం అత్యంతవసరం. పోస్టల్ అధికారులు యీ విషయమై సానుభూతితో ఆలోచించుదురుగాక.

మైనింగు ఇన్‌స్టిట్యూటు

సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరు శ్రీ సి. వి. డి. మూర్తి, డిప్యూటీ డైరెక్టరు టి. ఆర్. సామగారలు 24 తేది నిచ్చేశారు గూడూరు పెద్దలు, మైకావ్యాపారప్రముఖులు వారికి స్టేషనులో స్వాగతమిచ్చారు.

—కొరవ 10 పేజీలో

జమీన్‌రైతు చందా
సంవత్సరమంతటా　రూ 6-50 న. పై.
అర్ధ సంవత్సరానికి　రూ 3-50 న. పై.
విడి ప్రతి　12 నయాపైసలు

కాకినాడ అడిషనల్ సబ్‌కోర్టులో

S. C. 483 of 55. E. P. 6 of 57.

కొయ్యా చెల్లయ్య, సాకిన, అలవిల్లిమల్లవరం　—వాది.

సిద్ధాంతపు సూర్యాకాంతం　—ప్రతివాది.

యీ నెంబరు డిక్రీ బాకీగాను ప్రతివాది తాలూకు స్థిరాస్తులు తమ కోర్టుయెదుట 9-10-57 తేది పగలు 11 గం॥కు వేలము వేయించుచున్నారు. పాడదలచినవారు యిష్టియాదు షరతులను లోబడి పాడుకోవచ్చును. యితర పాటదార్లతోపాటు వాదిగూడా పాడుకొనుటకు సెలవు పెట్టినారు. ఆస్తి వలలు యున్న యెడల తెలుపుకోవలెను.

—: షెడ్యూలు :—

తూర్పుగోదావరిజిల్లా రంపచోడవరం సబ్‌రిజిస్ట్రారులో చేరిన అలవిల్లివెంకటనగరం గ్రామంతాలూకు రాజవీధికి అవతలయున్న యిల్లు — స్థలమునకు హద్దులు:- [తూ] సిద్ధాంతపు నూకయ్య వగైరాలు ఇండ్లకున్నూ జప్తుఆస్తికిన్నీ మధ్యయున్న సందు [ద] యెనుముల వసంతుగారి ఖాళీస్థలము మేడలోగిలి [ప] వుంతమార్గము [ఉ] తాడిపర్తి కృష్ణమ్మ భార్య చి: తలుపులమ్మగారి స్థలము - యిల్లు.

తూర్పు — పడమరలు　16 గజములు.
ఉత్తర — దక్షిణములు　15 „

పదరు హద్దులమధ్య స్తమైన యిల్లు - స్థలం ఇందలి తలుపులు, ద్వారబంధములు, పైకప్పు, నానావిధ ఫలవృక్షములు వగైరాలు పహా. ప్రతివాదికి పూరా హక్కుపన్ను లేదు.

ప్రతివాది 24-2-53 తేదిన ఆవాల పంపమ్మ పేర రూ. 1200/- లకు నెల 1-కి 100-కి రూ. 0-8-0 లు చొప్పున వ్రాసిన అప్పు దీనపు తనఖా మలో బర్పి పర్చారుపాట రూ. 200/- లు.

—మాండాలి చిట్టెన్న - వాదిఅడ్వకేట్.

కర్నూలు సబ్‌జడ్జి కోర్టులో

S. C. 191 of 56. E. P. 3 of 57.

పెద్ద స్వామిరెడ్డి చనిపోయినందున ఆతనివారసులు కుమారులు: రామిరెడ్డి, రామచంద్రారెడ్డి ...　—వాదులు.

యరుకల తిప్పణ్ణ, మూలిగ పెద్దయ్య　—ప్రతివాదులు.

యీ నెంబరులోని వాదుల డిక్రీబాకీగాను 1-వ ప్రతివాదితాలూకు షెడ్యూలు దాఖలా స్థిరాస్తి 4-11-57 తేది పగలు 11 గం॥కుంచి పైకోర్టులో యేలము వేయబడును.


షెడ్యూలు:- కర్నూలు డి॥ కర్నూలు సబ్ డి॥లో చేరిన లంజపోలూరు గ్రామంపొలంలో 1-వ ప్రతివాదికి హక్కు అనుభవముగల స్థిరాస్తి వివరము:-

నెం:	స. నెం:		య. సెంట్లు:	శిస్తు:
(1)	530/1	ఇందులో	5 — 82	4— 6—0
		కుక్కమాని చేను పూర్తి		
(2)	528/2		6 — 52	4—11—0
		దండు నాగయ్యచేను పూర్తి		
(3)	535/3		1 — 75	1— 5—0
		ఆదోనిచేను పూర్తి		
(4)	547/2		3 — 92	1—15—0
		కోమటివానిచేను పూర్తి		
(6)	648		5 — 88	4— 7—0

యీపైకి య 0-30 ట్లు కళ్లము చెక్కుబంది: [తూ] రస్తా [ద] యర్లపల్లి సోమన్న [ప] యర్రగుడి పుల్లారెడ్డి [ఉ] కురువ పుల్లన్నగారి కళ్లంలో యీ దిక్కులకు లోపైన య 0-30 సెంట్లు (ముప్పయి సెంట్లు) కళ్ళం.

—ఎ. కేసుగోపాలరెడ్డి—వాదిఅడ్వకేట్.

'ప్రభ' కుట్టు మిషన్లు



తృప్తికరముగ పనిచేయుచు చాలా కాలము మనుచున్నవి.

రెండుసంవత్సరములవరకు గేరేంటు యింపెనీవారే చేసెదరు - ఉత్తర దేశంలో ఇవే గట్టివని పేరుపొం దినవి. ఈ మిషన్లలో 21 జపాన్ పార్టులు బిగించబడియున్నవి

టైలర్‌మాడల్ రూ. 240/- లు
ఫ్యామిలీమాడల్ 220/-

వాడరక్ టైలరింగ్ డ్రస్ హౌస్
యమునాబిల్డింగ్ - నెల్లూరు

స్పేర్ పార్టులు కూడ దొరకును.



కుష్ఠు - బొల్లి
సర్వమేహ పొడలకు
గ్యారంటీ చికిత్స
రెడ్డికో
శ్రీ కృష్ణాశ్రమం - (స్థాపితం 1920)
హెడ్ ఆఫీసు : బ్రాంచి :
గోపాలపురం కావలివీధి
తూర్పుగోదావరిజిల్లా నెల్లూరు

నిర్మాణాత్మక ధోరణిలో శాసనసభ్యుల బాధ్యతలను, ప్రజల కర్తవ్యాలను ప్రబోధించే ఉత్తమచిత్రం

అనుపమవారి "ఎం. ఎల్. ఏ"

చిత్రసమీక్ష

మా సమీక్షకుడు

పేరులోనే గాకుండా, కథావస్తువులో, నడకలో, నీతిలో ఆకర్షణీయంగా, ప్రబోధాత్మకంగా, నిర్మాణాత్మకంగా తయారైన సమస్యాచిత్రం యిది.

ఇతివృత్తం, నేడు ప్రజలను కలవరపరుస్తున్న కౌలుదారీ, భూసంస్కరణల సమస్యలు. ఈ సమస్యలను తీసుకొని, కేవలం జనాకర్షణ, ధనార్జనదృష్టితో, పెడదారి పట్టించి, మరింత కలవరాన్ని కల్గించకుండా, వుదాత్తమైన మార్గంలో పరిష్కరించి, దేశానికి ప్రజలకు వుపకారం చేశారు 'అనుపమ' వారు.

కౌలుదారీ చట్టాన్ని భగ్నపరచి, రైతులను పీడించుటలో భూస్వాముల దౌష్ట్యాలు, శాంతియుత మార్గంలో రైతుల ప్రతిఘటన; భూసంస్కరణలు రాకుండా చేయుటకు భూస్వాముల ఎత్తుగడలు, రైతుల విజయము; ప్రజాప్రతినిధులను ప్రలోభపరచి, అది సాధ్యం కానప్పుడు బెదరించి తమహక్కులు కాపాడుకొనుటకు ధనవంతులు చేసే దుష్టప్రయత్నాలు, ప్రజాప్రతినిధి నిజాయితీ ప్రవర్తన; నీతిగా వుండదలచుకొన్న శాసనసభ్యుని ఎదుర్కొనే సమస్యలు, చిక్కులు. యిలాంటి అధునాతన సమస్యలతో, సహజమైన, నిత్యజీవితంలో అనుభవ పూర్వకమైన సన్నివేశాలతో తయారైంది 'ఎం. ఎల్. ఏ' చిత్రం.

ప్రభుత్వోద్యోగిగావున్న దాసు(జగ్గయ్య)ను శాసనసభ్యునిజేసి, తమ హక్కులు కాపాడుకోవాలని దామోదరం (గుమ్మడి) బోటి భూస్వాములు; తమ హక్కులకొరకు పోరాటం సాగించగలనని మహాత్ముని సాక్షిగా ప్రమాణం చేయించి, తమ ప్రతినిధిగా అంగీకరిస్తారు - గాంధీభక్తుడైన భూషయ్య (పెరుమాళ్ళు) నాయకత్వాన వున్న రైతుసంఘ సభ్యులు. దాసు శాసన సభ్యత్వం యీ ఆడకత్తెరమధ్య పోకచెక్కలా ఇరుక్కుంటుంది (?) శాసనసభ్యత్వం తోపాటు భూషయ్య కుమార్తె, సంఘసేవిక నిర్మల (సావిత్రి) లభిస్తుంది. దాసు ఆదర్శవంతుడైన ప్రజా సేవకుడనే అభిప్రాయమే, నిర్మలను అతని చెంతకు చేరుస్తుంది. తన భర్తచేత శాసనసభద్వారా సాధ్యమైనంత ఎక్కువ ప్రజోపయోగ కార్యాలు చేయించాలనేదే ఆమె దృఢసంకల్పం; అందుకు అహోరాత్రాలు నిర్మల హృదయంతో, అకుంఠిత దీక్షతో కృషిచేస్తుంది.

అప్రయత్నంగా, అనాయాసంగా లభించిన శాసనసభ్యత్వం అనతి కాలంలో దాసు పెద్దసమస్యగా తయారవుతుంది. ఓట్లిచ్చిన వారు, స్వంతపనులు చేసిపెట్టలేదని మాటిమాటికి తిట్టుకుంటారు; ఎన్నికకు డబ్బుపెట్టిన దామోదరం తనకు వ్యతిరేకంగా ఏపని చేయవద్దని ఒత్తిడి పెడతాడు; తాము తొలుత అనుమానించి, కడకు అంగీకరించిన దాసు భూస్వాముల తొత్తు అయిపోయాడని రైతులు అడిపోస్తారు; మామ ఎగిరిపడుతాడు; భార్యకోపకు వహిస్తుంది. తాను ప్రభుత్వోద్యోగిగా, ఒక సందర్భంలో డబ్బు పుచ్చుకొని, తనకు సహాయం చేసిన వుదంతానికి సంబంధించిన లేఖను చేతబట్టుకొని, రైతులను సహాయపడకుండా దామోదరం నిరోధం చదలచిన వ్యక్తు, దాసులో కలిగిన మానసిక సంక్షోభము, సంఘర్షణ అతను రైతులపక్షాన నిలబడాలనే న్యాయమైన, నీతివంతమైన నిర్ణయానికి దారితీస్తుంది. తాను ఎంతో పవిత్రుడుగా భావించిన తనభర్తలో దోషమున్నదని తెలిసినప్పుడు, నిర్మల హృదయం పరితపించిపోతుంది. తన జీవితమే భగ్నమైనట్లు భావిస్తుంది. కాని రైతులఅండన నిలబడుటకు తనభర్త నిర్ణయించుకోడం; అతని జీవితాన్ని నాశనపరచే వుత్తరం దామోదరం వద్దనుండి దాసుకు తనకు ఆప్తమిత్రుడైన రమేష్ (క్రొత్తనటుడు రమణమూర్తి బి. యస్ సి) చేజిక్కించుకోడం ఆమె మనస్సుకు శాంతిని కల్గిస్తుంది.

కాని ఆదర్శదంపతులైన దాసు-నిర్మలల మధ్య యీ శాంతి ఎంతోకాలం నిల్వలేదు. దాసు చెల్లెలు డాక్టరు కమల (గిరిజ) వల్ల, రమేష్ తనప్రేమను నిరాకరిస్తున్నాడని లీల (సూర్యకళ), నిర్మలకు రమేష్‌కు అక్రమ సంబంధం వున్నట్టుగా దాసుకు అపోహకలుగజేసి, వారి సంసారములో చిచ్చుపెడుతుంది. కడపట రమేష్ లీలచేతనే యదార్థం చెప్పిస్తాడు. కథ సుఖాంతమవుతుంది.

చిత్రం మొదటిసగం ఎన్నిక ఎత్తులు, ప్రయత్నాలు, ప్రచారాలతో నిండివుంటుంది. ధనార్జనకొరకు నామినేషన్లు వేసే స్వార్థపరులను చక్కగా అవహేళన చేస్తుంది చిత్రం. ఇవాళున్న అభ్యర్థుల తారతమ్యాలను వారి ఎన్నిక చిహ్నాలలోనే చూపడం ఎంతో ఒప్పియున్నది. రైతులపాలిటి పెన్నిధియైన దాసుకు కామధేనువు చిహ్నమైతే; భూస్వాముల ప్రతినిధి పాపయ్యకు వ్యాఘ్రమంశిరస్సు ఎన్నిక గుర్తు. ప్రత్యర్థియైన ఎన్నిక ప్రచారవిధానానికి, ప్రజా వ్యతిరేకి ప్రచారధోరణికిగల తేడానుకూడా చక్కగా చిత్రించారు.

ఇంటర్వెల్ తర్వాతనే అసలు సమస్య. కౌలుదారీచట్టం అమలు జరుగుతున్న విధానాన్ని, అందులోని లోపాలను; భూసంస్కరణలు అమలుజరపడంలో, చక్కెరఫ్యాక్టరీల పేరుతో వేనవేలు ఎకరాలుగల భూస్వాముల మినహాయింపు మున్నగు విషయాలను నిశితంగా విమర్శించారు. భూసంస్కరణల నుండి తప్పించుకొనుటకు, భూములుగల అయ్యలుచేసే లోపాయికారి పనులనుకూడా ఎత్తిచూపారు. పుట్టబోయే కొడుకునకుకూడా భూమిరాసిస్తే, కడకు ఆడపిల్ల పుట్టినట్టు చూపి అవహేళన చేస్తారు. ఇది హాస్యపాధానంగా పరిహాసంలోవున్న వ్యంగ్యమే! అయితే దీనికి సకలం ఫలాపేక్షను చూపడం స్వాభావికంగా లేదు; చక్కెరఫ్యాక్టరీ కట్టాలనుకున్న చోటికి, కౌలుదార్లను భూములనుండి వెళ్లగొట్టుటకుకూడా సకలం ప్రత్యక్షంగావడమూ అస్వాభావికమే!

సమస్య రైతా, ప్రజాహితైషి అయిన రమేష్ బోటి యువకులుండగా, ప్రభుత్వోద్యోగిగా వున్న దాసును ఆకస్మికంగా శాసనసభ్యుని చేయాలనే తలంపురావడం; కేవలం తమ శాసనసభ్యునిద్వారానే భూసమస్యంతా పరిష్కారమై పోతుందనే భావం భూషయ్య మున్నగువారిలో కనుపించడం; మంత్రికి నిశేదికి అందజేయడంలాంటి స్వల్పవిషయాన్ని క్లిష్టసమస్యగా సృష్టించి క్లయిమేక్సుకు తీసుకుపోవడం; ఎప్పుడో ప్రభుత్వోద్యోగిగా తాను చేసిన పొరపాటును నిర్మల అంత ఆందోళన పడడం; దాసుకూడా దానికొరకు అంతగా భ్రమపడడం ఇలాంటిసంఘటనలు సహజత్వాన్ని మూర్తీభవింపచేయలేక పోయినవి. అదేవిధంగా శాసనసభ్యుని చంపను లారీని పంపడంలాంటివి మరీ అసహజంగా వున్నవి. ఇన్ని అసహజ సంఘటనలున్నా, ప్రేక్షకులు వాటిని గమనించలేనంత బిగువుగా చిత్రం నడుస్తుంది. రెండవ సగంలో కొంత ఆహా, ఒప్పిన్నుకూడా వున్నాయి. కానిఒకసారి క్లయిమేక్సుకు వచ్చిన చిత్రాన్ని, మరొక సమస్యసృష్టించి, తిరిగా క్లయిమేక్సుకు తీసుకుపోవడం విసుగును కల్గిస్తుంది.

క్రొత్తవాడైనా రమణమూర్తి భవిష్యత్తువున్న నటుడుగా రుజువుచేసుకున్నాడు. సావిత్రి ప్రతిభాపూర్వక నటనకు, ఆమె స్థూల కాయం కొంత లోటు కల్గిస్తున్నది. కాని చేయగలిగిందేముంది? జగ్గయ్య తేమంలో, నాగ్దౌరణిలో, వాలకంలో అక్షరాల శాసన సభ్యుడని పించాడు. ఎప్పుడూ ఆవేశపూరిత పాత్రలను వేసే పెరుమాళ్లు సాత్వికమైన ప్రతి ఆణువునా జీవించిన గాంధీ భక్తుడుగా రాణించాడు. భావకవిగా రమణారెడ్డి - ఉన్నాకి కూడా ప్రదర్శించాడు. గుమ్మడి నటనలో లోటులేదు. గిరిజ ఓవర్ డోసు. సూర్యకళ నటన పాత్రోచితంగావున్నది.

చిత్రంలో సంగీతం లోపించింది. కర్ణపేయంగా, పదిమంది పెదవులమీద ఆలాపింపబడే ట్యూను, పాట ఒక్కటీలేదు. అసలు యిలాంటి సమస్యాచిత్రాలకు ఆకర్షణీయంగా వుండవలసినది టైటిల్ మ్యూజిక్ సంగీతం ఒక్కటే. అదే యిందులో లోపించడం, ధనార్జనకు లోటుగానే వుంటుంది. ఇందులో ప్రథమ నృత్య సన్నివేశంలోని పాట ఎంత మధురంగా వున్నదో, రెండవ పాట అంత వెగటుగా వున్నది. భాగ్యనగర్, లంబాడీ పాటలు హృద్యముంగా వున్నాయి. వీటి పిక్చరైజేషన్ కూడా చెప్పుకోదగివున్నది. వెల్లూరులో ఆమధ్య సంగీత కచ్చేరిలద్వారా పరిచితురాలైన చిరంజీవి జానకి మధురకంఠం ఇందులో ప్రప్రథమంగా వినిపిస్తుంది.

ఈచిత్రం శాసనసభ్యులకు గౌరవాన్ని కల్గిస్తుంది; ప్రజలకు మార్గం చూపుతుంది. నిర్మాణాత్మక ధోరణిలో కథను ఎన్నుకొని, దానిని సహజంగా చిత్రీకరించుటకు కృషిచేసి చాలవరకు కృతకృత్యులైన దర్శకుడు, నిర్మాత అభినందనీయులు. నిర్మాణాత్మక విమర్శలతో ప్రజాస్వామ్య విజయానికి తోడ్పడమిచ్చే పత్రికలవలెనే, యీ చిత్రమూ వుపకరిస్తుంది. కేవలం విధ్వంసకదృష్టితో ధనం గడించే వాటివలెగాక, నిర్మాణాత్మక భావనలతో వెలువడే పత్రికలకుండే ప్రజాదరణే దీనికీ లభించినా ఆశ్చర్యంలేదు. నేడు ప్రజల నెదుర్కొంటున్న వివిధ సమస్యలను తీసుకొని, ఇదేవిధంగా చిత్రించి, ఆటుకొవసర కర్తల బాధ్యతలను జ్ఞాపకంచేస్తూ, ప్రజలను సక్రమమార్గంలో నడపుటకు చిత్ర నిర్మాతలు, దర్శకులు కృషిచేస్తే, వారు ఎంతో దేశసేవ చేసినవారౌతారు. అనుపమవారు ఇందుకు మార్గదర్శకులు కావడం మెచ్చుకోదగిన విషయం.

కాకర్ల కామాక్షయ్యగారి లక్ష్మీనారాయణ ... దివ్యౌషధము
మా "భువనేశ్వరి" గుళికలు (రిజిస్టర్డు) పక్షవాతం, మూర్ఛవాతం, దగ్గు, ఉబ్బసములను త్వరలో గ్యారంటీగా కుదుర్చును. మా ఫోటో ట్రేడ్ మార్కుగల బోముమందులు ... యిందెక్కడా ... ప్రపంచములో లేదు.
ఒక వారమునకు వెల రూ. 7/- లు. ప్యాకింగ్ పోస్టేజి వేరు.
"ఆయుర్వేదసేవా" - "వైద్యవిశారద" "కవిరాజ" కాకర్ల వెంకటప్పయ్య
... ఆయుర్వేద ఫార్మసీ ... 222, ... నెల్లూరు.

★★★ శ్రీమద్రామాయణం ★★★

(2-వ పేజీకొరవ)

నున్న చెట్లగుంపు నడుమ భరద్వాజమహాముని యాశ్రమము గాంచెను.

దరిదాపులలో కన్పించుచున్న భరద్వాజ మహర్షి పర్ణశాలను గాంచినంతనే భరతుఁడు సైన్యమునంతయు నిలిపివేసి తాను సకల శస్త్ర భూషణములను విసర్జించి తెల్లని పట్టువస్త్రముల ధరించి మంత్రులు వెంటరాఁగా, పురోహితుఁడు వసిష్ఠుని ముందిడుకొని భరద్వాజాశ్రమము కడకేఁగి ఆశ్రమము వెలుపలనే మంత్రులనుకూడ నిలిపివేసి పురోహిత పురస్సరుఁడై భరద్వాజ మహర్షినిఁజూడ లోనికేఁ బోయెను. భరద్వాజుఁడు వసిష్ఠ మహర్షినిఁ గాంచినంతనే ఆసనమునుండి లేచి ఎదురేఁగి అతిథి సత్కారమునకు అర్ఘ్య పాద్యములను గొనితెమ్మని తన శిష్యుల కానతిచ్చెను. అంత భరతుఁడు ఆ మహాతపోధనుఁడగు భరద్వాజునకు మ్రొక్కెను. భరద్వాజుఁడు తనకు నమస్కరించినది దశరథుని పుత్రుఁడు భరతుఁడని గ్రహించెను. ముందు వసిష్ఠ మహర్షికి, తరువాత భరతునికి వరుసగా అర్ఘ్యపాద్యముల నొసంగి యథోచితముగా సత్కరించి కుశలంబుల నరసెను. తరువాత భరతుని సేనల, రాజమిత్రుల, మంత్రుల క్షేమంబులడిగి అయోధ్యలోని బొక్కసము ధనలక్ష్మినిఁ గూర్చి ప్రశ్నించెను. కాని దశరథ మహారాజు మరణమెఱిగిన మహానుభావుఁడు గాన ఆ ప్రస్తావనను ఏమాత్రము హెచ్చరింపలేదు. భరతుఁడుకూడ ఆశ్రమవాసుల క్షేమములను గూర్చి ప్రస్తావించెను.

మహర్షియైన భరద్వాజునికికూడ గుహుని వలె తొల్లి భరతునిపై అనుమానము కలిగెను. తన అనుమానమును బాపుకొనుటకు రాజపుత్రునిఁ గాంచి, "భరతా! నీవు రాజ్యమును ఏలుచు రాజ్యపాలనము విడిచిపెట్టి ఇక్కడికి ఏల ఏతెంచితివి? నీకట్టి ఆవశ్యకత కలుగుటకుఁ గల కారణమేమి? దశరథుఁడు తరుణియైన స్త్రీకి లోఁబడి శత్రుసంహారియైన రాముని భార్యతోడను, తమ్మునితోడను పదునాలుగేండ్లు కానలకు పొమ్మని శాసించెను. నీవు నిష్కంటకముగ రాజ్యమును అనుభవింపఁగోరి నిరపరాధియైన రామునికిఁ గాని, లక్ష్మణునికిఁ గాని ఎట్టి అపకారమును తలపెట్టలేదు కదా? నాకు సవిస్తరముగా దెలిపి నా సందియమును బాపుము;" అని అడిగెను. మహర్షి మాటలనువిని భరతుఁడు ఏడ్చెను. కనుగ్రుడ్ల వెంట నీర్నుగ్రక్కుచు తొట్రుపడుమాటలచే భరద్వాజునిఁ గాంచి, "మునీంద్రా! తాము నన్ను అవమానించుటచే నా బ్రతుకు బ్రద్దలై పోయినది. నేను జీవించుటకంటె మరణించుటమేలు. స్వామీ! నన్ను అపరాధినని అనుమానింపవలదు. నేను లేనిసమయమున నాకు తెలియకుండ నన్ను సంప్రదింపకుండ నా తల్లి యొనర్చిన పాపకార్యమునకు నన్ను నిందింపవలదు. నాకు తెలిసినతరువాతకూడ నేను రాజ్యమువచ్చెనని సంతసింపలేదు. నేను నా శక్తికొలంది ప్రయత్నించి రాముని పాదములపైఁబడి బ్రతిమాలి అయోధ్యకు మరల తోడ్కొనిపోయి రాజ్యాభిషిక్తునిఁ గావింపవలెనని వచ్చితిని. నేను రామునికి జీవితపర్యంతము నమ్మినబంటును. నేను మీకడకు రాముఁడు ఎచ్చట నివసించుచున్నాఁడో, అడిగి తెలిసికొనుట కేతెంచితినిస్వామీ," అని వినమ్రుఁడై చెప్పెను.

అంత భరద్వాజమహర్షి ప్రసన్నవదనుఁడై, "భరతా! నీ ఘనత నాకు తెలియకపోలేదు. నీవు రఘువంశ పుత్రుఁడవు. ఆనాదిగా మీ వంశాచరణములైన పెద్దల సహవాసము, ఇంద్రియ నిగ్రహము, సత్పురుషుల ననుసరించుట నీయందుఁగూడ గాంచఁగలిగితిని. నీ మనస్సులో నున్న సద్భావమును నే నెఱుంగక పోలేదు. నీ యశస్సు దిగంత విశ్రాంతమగుటకే నిన్నట్లు ప్రశ్నించితిని. కాన నీవు దుఃఖింపవలదు. రాముఁడు సీతా లక్ష్మణులతో కూడ చిత్రకూట పర్వతమున వసించుచున్నాఁడు. నీవును నీ మంత్రులును ఈరేయి ఇచ్చట గడిపి రేపటి దినమున అచ్చోటికి పోవచ్చును. నా ఈ ఆహ్వానమును అంగీకరించి ఈనాడు నా ఆశ్రమములో నుండఁ గలందులకు ప్రార్థించుచుంటిని" అని అడిగెను. పురుషశ్రేష్ఠుఁడైన భరతుఁడు మహర్షి కోరిక మేరకు ఆరేయి ఆశ్రమమున గడప నెంచెను.

అంత భరద్వాజమహర్షి విందు సత్కారము చేయనెంచి భరతునికి తెలిపెను. దానికి భరతుఁడు మహర్షితో, "స్వామీ! మీరు అర్ఘ్య పాద్యాదుల నొసఁగి, తీయని మాటలతో, ఆశీర్వచనములతో నాకప్పుడే విందును ఒనర్చితిరి, ఇంకనేమి?" అని చెప్పెను. ఆ మాటలకు భరద్వాజుఁడు నవ్వెను. సర్వపరిత్యాగియైన మహర్షి గొప్ప సైన్యమునకు విందు చేయుట తగని పనియని తలఁచిన భరతుని మనోభావమును మహర్షి గ్రహింపకపోలేదు. అయినను భరతునిఁగాంచి, "రాజపుత్రా! నీ యంతస్తునకు, నీ సద్గుణమునకు తగినట్లుగా నీకు నీ సైన్యమునకు విందు చేయుటకు తగిన శక్తి నాకు కలదు. నా కోరికను నెఱవేర్చుము. నీవు దవ్వున నేల పరివారములను, సేనలను విడిచివచ్చితివి?" అని అడిగెను. భరతుఁడు అంజలి ఘటించి, "మహాత్మా! రాజులు, రాజపుత్రులు, ఋషుల నివాసములకడకు సైన్యసమేతులై పోఁకూడదను ధర్మాచరణుఁడనైతిని. నా వెంట గొప్పసైన్యము చాలమేరకు యాత్రమించి వచ్చుచున్నది. ఆ సేనలు తపోవనమ్ముల ప్రవేశించిన చెట్లను నఱికి, కోనేటి నీర్లను కలచివెట్టి, పర్ణశాలలను ఐడఁద్రోసి మీ ఆశ్రమ వాసులకు కష్టనష్టములు కలిగించి కలఁత చెందించును" అని విన్నవించెను. మహర్షి సైన్యములను లోనికిఁ దోడ్కొని వచ్చుటకు అనుజ్ఞనీయఁగా భరతుఁడు సేనలను ఆశ్రమమునకుఁ బిలిపించెను.

అంత భరద్వాజ మహర్షి అగ్నిహోత్రశాలకేఁగి సమంత్రకముగా మూమ్మాఱు ఆచమనము గావించి, విశ్వకర్మ, మాయ, యముని, వరుణుని, కుబేరుని, అగ్నిదేవుని, చంద్రుని మొదలగు గాఁగల దేవత లందఱిని పేరు పేరు చొప్పున ధ్యానించి వారందఱిని రావించి, భరతునికి, అతని అఖండ సైన్యమునకు, పరివారమునకు గొప్పవిందును ఏర్పాటు చేయుమని అనుజ్ఞనొసఁగెను. వెంటనే అద్భుతాశ్చర్యములు కన్నులు మిఱుమిట్లు గొలిపించెను. తపోవనమంతయు గొప్ప రాచనగరుగా మారిపోయెను. అందఱికి ప్రత్యేకభవనములు ఏర్పాటు చేయఁబడెను. సుగంధద్రవ్యములు, పూలు, ఫలములు, పంచభక్ష్య పరమాన్నములు, తీయని పానీయములు, మెత్తలగు [illegible]ములు, చక్కని గానపు కచ్చేరీలు, అప్సరాంగనలచే నృత్యములు ఏర్పాటు చేయఁబడి వేడుక గానుండెను. ఎటుచూచినను రమ్యములగు ఉద్యానవనములు, [illegible] గొప్ప ప్రయాణ వాహనములు, సేవకులగు భృత్యులు, వినోద క్రీడలు! అట్టి గొప్ప వేడుకలో అతిథులు తమ్ము తాము మఱచిపోయిరి. సైనికులు గంధములు పూసికొని యచ్చరలతో ఆశ్చర్యముగా ఆనందించుచు, "మేము ఇంక అయోధ్యకు పోము. దండకారణ్యమునకు పోము. మేము ఇక్కడనే ఉండి పోయెదము. రాముఁడు, భరతుఁడు కుశలముగా నుందురు గాక" అని పలుకుచుండిరి. అట్లు వారందఱు సంతోషాంతరంగులై, విందులు గుడుచుచు, వినోద క్రీడలలో తేలియాడుచు దేవతల మాడ్కి విహరించుచుండఁగా వారేయి చల్లఁగా గడచిపోయెను. పఱునాఁటనే దేవతలు, గంధర్వులు, అప్సరాంగనలు, భరద్వాజ మునీంద్రుని కడ సెలవు తీసుకొని తమ తావులకేఁగిరి.

(సశేషము)

ఆరోగ్య లేహ్యము

మలబద్ధకము - అతిసారము - అజీర్ణములకు దివ్యౌషధము - కడుపునొప్పులు - మలేరియా జ్వరములను నివారించును.

అన్ని మందులషాపులలో దొరకును 20 తు॥ డబ్బి రూ. 2-0-0

బాబిలాల్ ఫార్మసీ, సుబేదారుపేట - నెల్లూరు

వసంతకుసుమాకరం

మధుమేహము (Diabetes)

అతిమూత్రవ్యాధులకు దివ్యౌషధము

వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం

(చింతలూరు)

బ్రాంచి : ట్రంకురోడ్డు - నెల్లూరు

అశోకా ఫ్లవర్ ఆఫ్ హెవెన్ టాల్కమ్‌పౌడర్ & స్నో



గగన కుసుమము వంటి ఈ అపూర్వ సౌందర్య పరికరములు విజయా కెమికల్స్‌వారి సుదీర్ఘ పరిశోధనాఫలితముగా తమకు లభించుచున్నవి. నవీనమైన కెమికల్స్‌వల్ల పరిమళద్రవ్యములవల్ల అత్యుత్తమముగా తయారైనవి. వీటి ఉపయోగం వల్ల మీ సౌందర్యమును ముఖవర్చస్సును ఇనుమడింపజేయును. ఉపయోగించిన అతిశీఘ్ర కాలంలోనే వీటి సుగుణములు మీరు గమనించగలరు.

నేడే ఉపయోగింపుడు

విజయా కెమికల్స్-మద్రాసు

స్టాకిస్టులు:- రామా యేజన్సీస్ — నెల్లూరు.

పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిస్టర్డు)

పిల్లల లివర్ అండ్ స్ప్లీను వ్యాధులను నివారించును

డాక్టర్ పిళ్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్

19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు-4. ఫోను నెం. 71354 నం.

బ్రాంచి:- 7, సారంగపాణికోవెల తూర్పువీధి - కుంభకోణము.

☞ అన్ని మందులషాపులలోను దొరకును



స్టాలిన్ నిజస్వరూపం

(3 వ పేజీ తరువాయి)

పాలనలోని రాక్షసకృత్యాలను, దారుణ చర్యలను ప్రజలకు బోధపడ నివ్వకుండా చేసింది.

ఆత్మస్తుతిపట్ల స్టాలిన్‌కుగల విపరీతమైన మోజు, అతడి జీవితచరిత్ర రచనాసందర్భంలో బట్టబయలైనట్లు క్రుశ్చేవ్ పేర్కొన్నాడు. సోవియట్ కమ్యూనిస్టు పార్టీని పటిష్ట మొనర్చి, అంతరంగిక శత్రువుల బారినుండి కాపాడుటలో స్టాలిన్‌తోబాటు ప్రముఖ పాత్రవహించిన అనేక నాయకుల పేర్లను ఒకవైపు తొలగించడమేగాక, తనలో యేమాత్రం గర్వం కాని, ఆత్మస్తుతిపట్ల మోజు కాని లేదని తానే స్వయంగా వ్రాసుకున్నాడు స్టాలిన్.

మరొక సందర్భంలో 'స్టాలిన్ అనగా నేటి లెనిన్' అని గ్రంథకర్తలు వర్ణించగా రష్యాచరిత్రలో అదికూడా తృప్తి నివ్వలేదు; అందువల్ల స్వదస్తూరిలో 'లెనిన్ ప్రారంభించిన కార్యక్రమమును కొనసాగించుటకు యోగ్యుడైన వారసుడు స్టాలిన్' అని వ్రాసుకున్నాడు.

క్రుశ్చేవ్ యీ సందర్భమును వ్యాఖ్యానిస్తూ, "చూడండి! ఎంత చక్కగా వర్ణించాడో!! ఎవరు ఆ విధంగా పేర్కొన్నది? రష్యన్ ప్రజలుకాదు, స్టాలిన్ తనకుతానే చెప్పుకున్నాడు" అని యెత్తిపొడిచాడు.

యుద్ధ సమయంలో స్టాలిన్ పాత్రనుగూర్చి పాఠకులు లోగడ చదివి ఉన్నారు. కాని అతడి జీవిత చరిత్రలో కనుపించేది పూర్తిగా విరుద్ధమైన వాచకం. "స్టాలిన్ యుద్ధతంత్రముల నైపుణ్యము, పరిస్థితులనుబట్టి రచించిన వ్యూహముల ద్వారానే శత్రుసేనలు పూర్తిగా ఓడించబడినవి. యుద్ధ వ్యవహారములు నడిపించుటలో స్టాలిన్‌కు గల తెలివి తేటలను, అతడి నాయకత్వము క్రింద సోవియట్ సేనలు జరిపిన పోరాటములు నిదర్శనములు" అని అందులో పేర్కొనబడినదంటే, దానికి కారణం స్టాలిన్‌లోని యుద్ధ వ్యవహారముల నైపుణ్యతగాక, అతడి చేతుల్లో కేంద్రీకృతమైన అధికారం అని, యివన్నీ అవమానకరమైన యదార్థ విషయములని క్రుశ్చేవ్ వివరించాడు.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ సంగ్రహ చరిత్రను తయారుచేయు నిమిత్తం కొందరు రచయితలు నియమింపబడ్డారు. వారందరూ కూడా స్టాలిన్ పర్యవేక్షణక్రింద పనిచేస్తూ, అతడి సలహాలప్రకారం రచన సాగించారు. ఆ పుస్తకం ప్రచురించబోయే సమయంలో పై విధంగానే దానిలో పేర్కొనబడినది. కాని యీ విధంగా కొందరు రచయితలు తన అభ్యుదయంక్రింద యీ పుస్తకమును ప్రచురించినట్లు ప్రచారానికి వెల్లడికావడం తన ఆత్మగౌరవమునకు భంగకరమని స్టాలిన్ భావించాడు. అందువల్ల ఆ పుస్తకం (1938 సం॥) పీఠికలో, "స్టాలిన్‌చే రచించబడి, పార్టీకమీషన్ (రచయితలు) చే ఆమోదింపబడినది" అని మార్పు చేయబడినది. అనగా కొందరు మేధావులైన రచయితల శ్రమను స్టాలిన్ తన హక్కు భుక్తం చేసుకొని, ఆ కీర్తినంతా తన కైవసం చేసుకున్నాడు.

అంతేగాక, యీ పుస్తకమును తయారు చేయుటలో గల ఉద్దేశ్యము, వివరణ అది తయారైన తీరు పరస్పర విరుద్ధంగా కనుపించినవి. ఈ విషయంపై క్రుశ్చేవ్ యీలా అన్నాడు "లెనిన్ రూపొందించిన సోషలిస్టు సమాజ నిర్మాణములోను, పార్టీ [illegible] సిద్ధాంతాలను [illegible] కారుడు [illegible] లెనిన్ [illegible] వ్యాఖ్యానించడంలోను, [illegible] అభివృద్ధి సాధనలోను, రష్యాను సోషలిస్టు దేశంగా రూపొందించుటలోను పార్టీ కృషికి యెందులో తగు ప్రాముఖ్యత యివ్వబడినదా? కేవలం స్టాలిన్‌నుగూర్చి, అతడి ఉపన్యాసములనుగూర్చి ఆతడి రిపోర్టులను మాత్రమే పేర్కొనబడినది. ప్రతిచిన్న స్వల్ప విషయం కూడా అతడి పేరట జరిగినట్లు అందులో వివరించబడినది. అందువల్ల యీ పుస్తకమును తానే వ్రాసినట్లు స్టాలిన్ పేర్కొనడంలో ఆశ్చర్యం కలుగక తప్పదు. మార్క్సిస్టు - లెనినిస్టు సాంప్రదాయములకు బద్ధుడైన వ్యక్తి యెవరైనా యీవిధంగా తన్ను తాను 'అసమానమైన అవతార పురుషుడుగా' వర్ణించుకో గలడా?"

జాతీయ గీతంలో మార్పు

అదేవిధంగా, రష్యా జాతీయగీతం విషయంలో స్టాలిన్ స్వోత్కర్షకు ప్రాధాన్యత యిచ్చాడు. అందులోకూడా యితరుల పేరు కాని, పార్టీ ప్రసక్తికాని లేకుండా చేయబడింది. 'స్టాలిన్ మా సంరక్షకుడు, మార్గదర్శి'- అన్నది ఆ గీతంలోని సారాంశం. స్టాలిన్ మరణం తర్వాత దానిని మార్పు చేయుటకు తీర్మానించినట్లు క్రుశ్చేవ్ వెల్లడించగా సభ్యులు దీర్ఘ హర్ష ధ్వానాలు చేసారు.

విగ్రహాలు, స్మారక చిహ్నాలు

రష్యాలో ఎన్నో పట్టణాలు, పారిశ్రామిక సంస్థలు స్టాలిన్ హయాంలోనే అతడి పేరట పిలువబడుతూ వచ్చినవి. ఇదంతా ప్రజల కోర్కెమీద జరిగిన పనికాదు. తనంతటతానే ఆ విధంగా నామకరణం చేయమని స్టాలిన్ ఉత్తర్వులు యిచ్చేవాడు. ఉదాహరణకు, 1951 సం॥ జూలైలో వోల్గా-డాన్ కాల్వ సమీపంలో తన విగ్రహం ప్రతిష్టించ వలెనని మంత్రివర్గం చేసిన తీర్మానంమీద స్టాలిన్ సంతకం పెట్టాడు; తర్వాత 30 టన్నులు రాగి లోహం యిందుకుగాను మంజూరు చేసాడు. విచిత్రం ఏమిటంటే ఒకవైపు యుద్ధం మూలంగా ప్రజలు యిండ్లులేక గుడిసెల్లో నివసిస్తుండగా, మరోవైపు యీ విగ్రహం కొరకు విపరీతంగా డబ్బుఖర్చు పెట్టడం. అంతేకాదు, లెనిన్‌కుతాను యోగ్యుడైనవారసుడని చెలామణి అగుటకు ప్రయత్నించిన స్టాలిన్, 30 ఏండ్లక్రిందట లెనిన్ స్మారకచిహ్నంగా ఒక భవనమును నిర్మించుటకుచేసిన తీర్మానమును డబ్బులేదను కారణంతో అమలు జరుపకుండా చివరకు ఆ ప్రతిపాదనను విరమించుటకు తోడ్పడ్డాడు. విద్యారంగంలోకూడా లెనిన్ పేరిట కొన్ని బహుమతులు యేర్పరుచుటకు ప్రభుత్వం చేసిన తీర్మానములుకూడా అమలులోకి రానివ్వకుండా స్టాలిన్ అడ్డుపడ్డాడు. (సశేషం)

మనదేశం

(3 వ పేజీ తరువాయి)

దుల, సమస్య శాశ్వతికంగా పరిష్కారం కావడానికి, మరాఠీలలో అనుమానం, భయం తొలగించడానికి తోడ్పడం కలిగిస్తుంది. తర్వాత మరాఠీల, హరిజనుల సాంఘిక ఆర్థికాభివృద్ధికి సమన్వయ పథకం రూపొందిస్తే యీ సమస్య శాశ్వత పరిష్కారం లభిస్తుంది. మద్రాసు రాష్ట్రంలో రాజకీయ నాయకులకు, కోటి సమస్య ఒక సవాలును విసురుతున్నది. ఈ సమస్యాపరిష్కారం పైననే, ముఖ్యంగా మద్రాసు రాష్ట్ర రాజకీయ భవిష్యత్తు కొంతవరకు ఆధారపడ గలదనుటలో సందేహంలేదు.

దక్షిణాపథ సమగ్రాభివృద్ధి

ఈవారం హైదరాబాదులో జరిగిన దక్షిణ మండలసంఘసమావేశంలో, దక్షిణభారతదేశానికి సంబంధించిన సమష్టి సమస్యలను చర్చించడం ముదావహమైన విషయం. ఆ సమస్యలివి:- (1) దక్షిణ మండలంలోని రాష్ట్రాలకు ఉమ్మడి హైకోర్టుల ఏర్పాటుకు వీలున్నదా? (2) భూవసతికి ఒకే రకమైన గరిష్టపరిమాణం నిర్ణయించడం ఎంతవరకు సాధ్యం? (3) విద్యుచ్ఛక్తి ప్రణాళికలను సమష్టిక్షేమానికి ఎంతవరకు ఉపయోగించుకోవచ్చు? (4) ప్రణాళికా నిర్వహణ విభ్యంతరములున్న సమష్టి చర్యలు (5) యువ. టీ. ఓ. ల పెంపకంలో ఈ నాలుగు రాష్ట్రాలు ఒకే విధానాన్ని అనుసరించగలవా? (6) అల్పసంఖ్యాక భాషావర్గాలవారికి రక్షణల విషయమై చర్యలు.

వ్యవసాయ విధానాలలో, ఆచారాలలో ఒక రాష్ట్రానికి మరొక రాష్ట్రానికి వ్యత్యాసాలుంటుండడంవల్ల భూవసతికి ఒకే గరిష్ట ప్రమాణం నిర్ణయించడం సముచితం కాదు. యువ. టీ. ఓ. ల జీతాలవిషయంలో కూడ ఏకమొత్తంగా ఒకేపద్ధతి అనుసరించవచ్చు. మిగతా విషయాలలో సమష్టినిధానాలను అనుసరించవచ్చు. దక్షిణ మండలంలోని అన్ని రాష్ట్రాలకు ఉమ్మడిగా ఒకే హైకోర్టు ఏర్పాటు చేసుకోవడం - కాంతి భద్రతల దృష్ట్యా అత్యంతావసరం. దానివల్ల యితర ప్రయోజనాలెన్నో సిద్ధించగలవు. విద్యుచ్ఛక్తి, ఇరిగేషన్ ప్రాజెక్టులను కూడ సమష్టిక్షేమానికి వినియోగపెట్టడం కూడ అవసరమే. ఆయా ప్రాంత అవసరాలు తీరకపిమ్మట, పోగా మిగిలిన విద్యుచ్ఛక్తిగాని, నీటినిగాని ఇతర రాష్ట్రాలకు పోనివ్వడంలో మునిగిపోయేదేమీ లేదు. ఇక అల్పసంఖ్యాక భాషావర్గాలకు రక్షణలు కల్పించడంలో సమష్టివిధానం నిర్ణయించి, రక్షణలు అమలుజరపడం ఎంతైనా అవసరం. పై లెక్కన సమష్టి ప్రణాళికలు విస్తృతరూపం ధరిస్తే, దక్షిణాపథం సత్వరంగా సమగ్రాభివృద్ధి కాంచగలదు.

పంచాంగం

నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

వర్షవిచారణ

అక్టోబరు 4 తేదీవరకు కొన్ని మధ్యయోగములవలన వర్షప్రతిబంధకము కలిగియున్నది. అక్టోబరు 5 తేదీ నుండి వర్షముకురియు సుయోగములు కలవు.

చిత్రకార్తె

అక్టోబరు 10 తేదీనుండి రాత్రి గం 8.27 నిముషములకు చిత్తకార్తె ప్రవేశం, అగ్నులరాశి, అతివృష్టి.

అక్టోబరు తిథులు

5 శని	ద్వాదశి	రా 3—2 గం.	వ.
6 ఆది	త్రయోదశి	రా 10—10 గం.	వ.
7 సోమ	చతుర్దశి	రా 12—15 గం.	వ.
8 మంగళ ○	పౌర్ణమి	రా 2—1 గం.	వ.
9 బుధ	కృష్ణపాడ్యమి	రా 3—50 గం.	వ.
10 గురు	విదియ	తె 5—24 గం.	వ.
11 శుక్ర	తదియ	తె 5—25 గం.	వ.

పిల్లల లివరు, స్ప్లీన్ వ్యాధులకు

జిమ్మి వారి 'లివర్ క్యూర్'

మా ఖాతాదారుల సౌకర్యానికి, లాభానికి ఈక్రింద కనుపరచిన ప్రదేశాలలో ప్రతి మాసం నిర్ణీత తేదీలలో, సలహాలు పొందుటకు మా డాక్టరు అందుబాటులో వుందురు.

గమనిక:- ప్రతి ప్రదేశములో సలహా : ఉదయం 9 గంటలనుండి 11 గంటలవరకు, సాయంత్రం 3 గంటలనుండి 5 గంటలవరకు.

ప్రదేశము:	తేది:	అడ్రసు:
నెల్లూరు	6 ఉదయం	అజంతా హోటల్ - ట్రంకురోడ్డు
సికింద్రాబాద్	8 ,,	డి. జె. షరీక్ అండ్ కో., కెమిస్టు, జనరల్ బజారు.
హైదరాబాద్	9 ,,	డి. జె. షరీక్ అండ్ కో., కెమిస్టు, కపిడిస్ రోడ్డు
తెనాలి	12 ,,	కన్యకాపరమేశ్వరీ సత్రం.
గుంటూరు	14 ,,	మెడికల్ స్టోర్సు - కొత్తపేట.
మచిలీపట్టణము	16 ,,	ఆనందఫార్మసీ కెమిస్టు - మెయిన్‌రోడ్డు.
రాజమండ్రి	19 ,,	ఈశ్వరదాసు & కో., Ags., ఇంటి 3/101, ఇన్నీసుపేట
భీమవరం	20 ,,	ప్రికాష్ సన్సు అండ్ కంపెనీ - మండలపాడు.

బెంగుళూర్ : ప్రతి నెల ఆఖరి ఆదివారం ఉదయం - మధ్యాహ్నం ఆంధ్ర డ్రమాటిక్ అండ్ లిటరరీ సొసైటీ - సర్వే.

ఖరగ్‌పూర్ : 4 తేది ఉదయం - సాయంత్రం : యునైటెడ్ మెడికల్ స్టోర్సు - కెమిస్టు అండ్ డ్రగ్గిస్టులు, N. T. E. 155, రైల్వేమార్కెటు.

రాయపూరు : 25 తేది ఉ॥ 9 నుండి మ॥ 12 వరకు, సా॥ 3 నుండి 5 వరకు. సి. పి. మెడికల్ స్టోర్సు, కెమిస్టు & డ్రగ్గిస్టు, సాదర్ బజార్, (టెలిఫోన్ : నెం. 118 రు.)

జిమ్మి వెంకటరమణయ్య అండ్ సన్సు,

బ్రాంచీలు

గుండా కృష్ణమూర్తి బిల్డింగ్సు, 17/329, నాగేశ్వరరావుపంతులురోడ్డు, గాంధీనగర్ పోస్టు - విజయవాడ.

పిరుగంటివారివీధి - విజయనగరంసిటీ — 132/1, హారిసన్ రోడ్డు - కలకత్తా.

* * * * దీపావళికి * * * *

ఎలక్ట్రిక్ బల్బులతో అలంకరించుట -

బల్బుల తోరణములు సప్లైచేయుట -

[illegible]

రామా ఎలక్ట్రికల్ వర్క్సు

ట్రంకురోడ్డు - - - నెల్లూరు

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Power Press 170, Thippavajuvari St Nellore.